www.vishalabharati.com
epaper.vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
05 జూన్ 2023
సంపుటి:1 సంచిక: 226

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

## అమిత్ షా, నడ్డాలను చంద్రబాబు కలిస్తే.. తప్పేంటి?

- గతంలో మమతా బెనర్జీ, స్టాలిన్, నితీష్ వంటి ప్రతిపక్ష పార్టీల నేతలను కూడా మోదీ, అమిత్ షా కలిశారు కదా?
- ప్రతిపక్షాలను, ప్రజలను కలవకుండా కేసీఆర్ మాదిరిగా రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టే పార్టీ బీజేపీ కాదు
- టీడీపీతో బీజేపీ పొత్తు ఊహగానాలే
- జిల్లా నేతల టెలికాన్ఫరెన్స్ లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్



02

## బంగారు తెలంగాణ ముసుగులో రాష్ట్రాన్ని దోచుకుంటున్నడు

**బీఆర్ఎస్ పార్టీపై ధ్వజం**
**డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**



**విశాల భారతి - నిజామాబాద్ బ్యూరో :**
బంగారు తెలంగాణ ముసుగులో రాష్ట్రాన్ని దోచుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి డిచ్ పల్లిలో ఏర్పాటు చేసిన బహుజన చైతన్య సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

మిగతా 2లో..



## 'ఆదిపురుష్' నుంచి సెకండ్ ట్రైలర్..!

08





# విలీనమయ్యేదెవరూ?

## రాష్ట్ర రాజకీయాల్లో కొత్త పోకడలు

కొత్త కొత్త పొత్తులు.. అవసరం మేరకు విలీన చర్చలు

షర్మిల, కోదండరాం వంటి నేతలపై పెరిగిన ఫోకస్

కాంగ్రెస్ వైపే వారందరి చూపు.. హస్తానికి మంచి ఊపు

అధికార పార్టీ బిఆర్ఎస్ కు తీవ్ర తలనొప్పిగా చర్చలు

**హైదరాబాద్ - విశాల భారతి**

తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న కొత్త రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఈ ఏడాది చివర్లో రాష్ట్రంలో ఎన్నికలు జరగనుండగా.. రాష్ట్రంలో అప్పుడే ఎన్నికల హడావుడి మొదలైంది. హ్యాట్రిక్ విజయం కోసం బీఆర్ఎస్, అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు ప్రతిపక్షాలు వ్యహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త పొత్తులు, విలీనాలు తెరపైకి వస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీని ఓడిచేందుకు వైఎస్సాఆర్‌టీపీ అధినేత్రి షర్మిల, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటవుతున్నాయని.., షర్మిల తన పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయబోతుందనే వార్తలు వినిపించాయి. అందులో భాగంగానే కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్‌ను ఇటీవల రెండుసార్లు కలిసినట్లు కొందరు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే అలాంటిదేమీ లేదని.. తన పార్టీని ఏ పార్టీలోనూ కలపబోనంటూ ఇటీవల షర్మిల కీలక కామెంట్స్ చేశారు. ఇదిలా ఉండగానే మరో రాజకీయ పార్టీ విలీన అంశంపై తెరపైకి వచ్చింది. ఈసారి స్వయంగా ఆ పార్టీ అధ్యక్షుడే విలీనం గురించి కీలక కామెంట్స్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాం.. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ జన సమితి పేరుతో రాజకీయ పార్టీని స్థాపించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులు పోటీ చేయగా.. ఎక్కడా విజయం సాధించలేదు. కోదండరాం కూడా ఓటమి చవిచూశారు. ఆ తర్వాత జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లోనూ ఆయన ఓడిపోయారు. ఉపఎన్నికల్లోనూ ఆ పార్టీ అభ్యర్థులు ప్రభావం చూపలేకపోయారు. ఇక ఈ ఏడాది ఎన్నికల సమరానికి సిద్ధమైన కోదడంరాం.. సంచలన కామెంట్స్ చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీతోనైనా పొత్తుకు తాను సిద్ధమని ప్రకటించారు.

మిగతా 2లో..



### ఒకరి ప్రభావం.. ఇంకొకరికి ప్రతిష్టాత్మకం

తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు జరిగిన రెండు ఎన్నికల్లోనూ గులాబీ బాస్ విజయాన్ని సాధించటం.. ముచ్చటగా మూడోసారి కూడా తన గెలుపు ఖాయమన్న ధీమాను వ్యక్తం చేస్తున్న కేసీఆర్ కు.. షాక్ తగిలే చందంగా కోదండం తాజా ప్రకటన ఉంది. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కాస్త ముందుగా ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ జనసమితి పేరుతో పార్టీని పెట్టటం తెలిసిందే. గత ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్, వామపక్షాలతో పొత్తుపెట్టుకన్న ఆయన.. ఆ ఎన్నికల్లో ఎలాంటి ప్రభావాన్ని చూపకపోవటం తెలిసిందే. రెండోసారి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత కోదండరాం తన ప్రాధాన్యతను పూర్తిగా కోల్పోయారు. ఈ రోజుకు తెలంగాణ ఉద్యమంలో నిజాయితీగా పోరాడిన ఉద్యమకారుల జాబితాలో కోదండరాం ముందుంటారు. అలాంటి ఆయన తాజాగా సూర్యాపేటలో నిర్వహించిన పార్టీ ప్లీనరీ సమావేశాల్లో మాట్లాడుతూ.. 'ప్రజల ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు ఎలాంటి రాజకీయ నిర్ణయాన్ని తీసుకోవటానికైనా సిద్ధంగా ఉన్నాను. అవసరమైతే పార్టీని విలీనం చేయటానికి కూడా సిద్ధం'' అని పేర్కొన్నారు.తో. . కోదండరాం వ్యాఖ్యలు సంచలనంగా మారటంతో పాటు.. ఆయన ఏ పార్టీలో కి తన పార్టీని విలీనం చేయాలని భావిస్తున్నారు? అన్నది ప్రశ్నగా మారింది. బీఆర్ఎస్ ను ఓడించటమే ప్రధాన ఎజెండా ఉన్న కోదంరాంకు ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలో మాత్రమే తన పార్టీని విలీనం చేసే వీలుంది. అదే నిజమైతే.. కాంగ్రెస్ కు కొత్త ఉత్సాహం వచ్చినట్లే. మరి.. కోదండం తన పార్టీ విలీనంపై ఇంకేం చెబుతారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## టీజేఎస్‌ను విలీనం చేస్తా..

కేసీఆర్ ను గద్దె దించడమే నా లక్ష్యం

ప్రొఫెసర్ కోదండరాం సంచలన ప్రకటన

తర్వాత తాను అలా అనలేదంటూ వివరణ ఇచ్చిన ఉద్యమ నేత



**విశాలభారతి, హైదరాబాద్:**
టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్.. ఇవాళ సంచలన ప్రకటన చేశారు. కేసీఆర్ ను గద్దె దించేందుకు పొత్తులు పెట్టుకుంటానని.. అవసరమైతే తన పార్టీని విలీనం చేస్తానని.. ఆయన పేర్కొన్నారు. ఇవాళ సూర్యాపేటలో నిర్వహించిన పార్టీ ప్లీనరీ మీటింగ్ లో ఆయన ఈ మేరకు ప్రకటన చేశారు. కాగా ఈ విషయం మీడియాలో, వెబ్ సైట్లోల ప్రముఖంగా ప్రసారం కావడంతో కోదండరాం స్పందించారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారంటూ ఆయన కామెంట్ చేయడం గమానార్హం. ఇది ఎన్నికల సీజన్. రాజకీయంగా ఏమైనా జరగొచ్చు. తెలంగాణలో రాజకీయ పరిణామాలు వేగంగా చోటు చేసుకుంటున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణ ప్రొఫెసర్ కోదండరామ్ సంచలన కామెంట్స్.

మిగతా 2లో..

## ట్రైన్ యాక్సిడెంట్‌పై సీబీఐ ఎంక్వైరీ

రైల్వే బోర్డు సిఫారసుకు దర్యాప్తు సంస్థ ఓకే..


సిగ్నల్ మారడం వెనక కుట్ర ఉందన్న అభిప్రాయం



**విశాలభారతి, హైదరాబాద్:**
ఒడిశా రైలు ప్రమాదం దేశ వ్యాప్తంగా ప్రజల్ని కలిచివేసింది. దేశ ప్రజలనే కాదు... యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇక ఒడిశా రైలు ప్రమాదంపై రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. సీబీఐ విచారణ జరిపించాలని నిర్ణయం తీసుకుంది. రైల్వే బోర్డు సిఫారసు మేరకు ఈ ప్రమాదంపై విచారణ జరపాల్సిందిగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సీబీఐని కోరారు. సిగ్నల్ మారడం వెనుక కుట్ర ఉందని అధికారులు అనుమానిస్తున్నారు. కోరమండల్ను కావాలనే లూప్ లైన్ లోకి మార్చారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే బహనాగ స్టేషన్ మేనేజర్ ను కూడా అధికారులు విచారించారు. బహనాగ స్టేషన్ మాస్టర్ రూమ్ సిగ్నలింగ్ రూమ్ లో సీసీ కెమెరాలను పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టమ్ లో ఎవరో మార్పులు చేశారని రైల్వే మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో..

## మావోయిస్టు అగ్రనేత కటకం సుదర్శన్ కన్నుమూత



**హైదరాబాద్ - విశాల భారతి**
మావోయిస్టు అగ్రనేత, సెంట్రల్ కమిటీ సభ్యుడు ఆనంద్ అలియాస్ కటకం సుదర్శన్ మృతి చెందారు. గత నెల 31న గుండెపోటుతో మరణించారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. సుదర్శన్ స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లిలోని కన్నాలబస్తి. వరంగల్‌లో పాలిటెక్నిక్ విద్యను అభ్యసించిన ఆయన కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్శితులయ్యారు. దీంతో 1980లో మావోయిస్టు ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి అజ్ఞాతంలో గడుపుతున్నారు. మావోయిస్టు పార్టీలో అంచలంచలుగా ఎదిగిన ఆయన సెంట్రల్ కమిటీ మెంబర్‌గా ఉన్నారు. ఆయనను ఆనంద్, మోహన్, వీరేందర్‌జీ అని వివిధ పేర్లతో పిలుస్తారు.

మిగతా 2లో..

## పర్ క్యాపిటలో మనమే పర్ఫెక్ట్

### ఆ రాష్ట్రాలను దాటేసి ముందుకు వెళ్ళాం

మనందరి సమిష్టి కృషి వల్లే ఇది సాధ్యమైంది

దేశానికి తెలంగాణ మోడల్ అంటూ వెల్లువెత్తుతున్న నినాదాలు

అందుకు ఉద్యోగుల అంకితభావం కారణం

నిర్మల్ కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించిన సిఎం కెసిఆర్



**నిర్మల్ - విశాల భారతి**
తెలంగాణ మోడల్ భారతదేశమంతా మార్మోగుతోందని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఇందుకు మీరే కారణమని(ప్రభుత్వ ఉద్యోగులు) కేసీఆర్ స్పష్టం చేశారు. నిర్మల్ కలెక్టరేట్‌ను ప్రారంభించిన అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. చక్కటి సమీకృత పరిపాలన భవనాన్ని నిర్మింపజేసి నా చేతుల మీదుగా ప్రారంభించనిందుకు నిర్మల్ జిల్లా ప్రజాప్రతినిధులను, అధికారులను అందరినీ హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను అని కేసీఆర్ తెలిపారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మరోసారి మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. దశాబ్ది వేడుకల ప్రారంభంలో 90 నిమిషాల పాటు ప్రసంగించాను. ఇంటికి వెళ్లిన తర్వాత కొందరు 20 నుంచి 30 విషయాలు చెప్పలేదు సార్ అని చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత మనందరం కలిసి..సమిష్టికృషితో అద్భుత ఫలితాలు సాధించగలిగాం. అందులో అనుమానం అక్కర్లేదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాలుగు జిల్లాలుగా విభజింపబడి పరిపాలన ప్రజలకు చేరువైంది. నాలుగు జిల్లాలకు మెడికల్ కాలేజీలు వస్తున్నాయి. ఆసిఫాబాద్ లాంటి అడవి ప్రాంతంలో కూడా మెడికల్ కాలేజీ వచ్చింది. ఏపీలో ఉంటే 50 ఏండ్లకు కూడా ఈ కాలేజీ వచ్చేది కాదు. పవర్ పర్ క్యాపిటలో నంబర్ వన్ లో ఉన్నాం. ముఖ్రా కే గ్రామం జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు తీసుకొని మనకు గౌరవం తెచ్చిపెట్టిందని కేసీఆర్ గుర్తు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా హ్యూమన్ ఇండెక్స్ డెపవల్‌మెంట్‌లో విద్యుత్ పర్ క్యాపిట, పర్ క్యాపిట ఆదాయం.. ఈ రెండు మన గురించి తెలియజేస్తాయి.

మిగతా 2లో..

### నిర్మల్ జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి కేసీఆర్

నిర్మల్ జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌ను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదివారం ప్రారంభించారు. మొదట కలెక్టరేట్ శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం చాంబర్‌లో కలెక్టర్ సీటులో వరుణ్ రెడ్డిని కూర్చుండబెట్టి.. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు కలెక్టరేట్ వద్ద పోలీస్ సిబ్బంది ముఖ్యమంత్రికి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ సంతోష్, ఎమ్మెల్యేలు జోగు రామన్న, బాల్క సుమన్, జీవన్‌రెడ్డి, రేఖా నాయక్, నడిపెల్లి దివాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# ట్రైన్ యాక్సిడెంట్‌పై సీబీఐ ఎంక్వైరీ

(మొదటిపేజీ తరువాయి)

ఈ ఒడిశా రైలు ప్రమాదం ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. బెంగళూరు హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ షాలిమార్ చెన్నై సెంట్రల్ కోరమండల్ ఎక్స్‌ప్రెస్ గూడ్స్ రైలు.. బాలాసోర్లోని బహనాగా బజార్ స్టేషన్కు సమీపంలో ప్రమాదానికి గురయ్యాయి. ప్యాసింజర్ రైళ్లల్లో సుమారు 2500మంది ప్రయాణికులు ఉండగా.. 288మంది ప్రాణాలు కోల్పోయారు. 1000కిపైగా మంది గాయపడ్డారు. ప్రమాదం జరిగిన దాదాపు అర్ధగంటలోపే ఎన్డీఆర్ఎఫ్ తొలి బృందం ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అశ్విని వైష్ణవ్ ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ బంగాల్ సీఎం మమతా బెనర్జీతో పాటు అనేక మంది నేతలు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతుల కుటుంబసభ్యులను క్షతగాత్రులను పరామర్శించారు.ఇక ఈ ప్రమాదానికి సంబంధించిన డ్రోన్ విజువల్స్ కంట తడి పెట్టిస్తున్నాయి. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మృతదేహాలు కుప్పలు తెప్పలుగా ఉండటం చూసి... ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు పూర్తయ్యాయి. ట్రాక్ పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ పనికోసం 1000కిపైగా మంది కార్మికులు శ్రమిస్తున్నారు.

# బంగారు తెలంగాణ ముసుగులో రాష్ట్రాన్ని దోచుకుంటున్నడు

(మొదటిపేజీ తరువాయి)

దొరల గడీలను బద్దలు కొట్టిన తెలంగాణ పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, చాకలి ఐలమ్మల స్ఫూర్తితో తెలంగాణలో బహుజన రాజ్యం సాధించాలన్నారు.13 వందల మంది అమర వీరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణలో గడీల పాలన కొనసాగు తుందన్నారు. జిల్లాలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కనుసన్నల్లోనే దళితులపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీల పేరుతో దళితులపై దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. బహుజన సమాజం భయానక వాతావరణంలో బతుకుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దళితులపై దౌర్జన్యంగా దాడులకు పాల్పడుతున్న రౌడీ మూకలను కట్టడి చేయడంలో పోలీసులు పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. దేశ జనాభాలో అత్యధికంగా ఉన్న దళితులు, గిరిజనులు,బలహీన వర్గాలను రాజకీయంగా అణిచివేస్తున్నారని విమర్శించారు. ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా మంచిప్ప రిజర్వాయర్ ను రూ.1,100 కోట్లతో ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్ పేరుతో కేసీఆర్ రూ.3,500కోట్లకు అంచనా పెంచారని ఆరోపించారు. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు ఎత్తు పెంచి 10 గ్రామాల భూ నిర్వాసితులకు తీరని అన్యాయం చేస్తున్నర న్నారు.




ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టులో 30 వేల కోట్లు అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో బోధన సిబ్బంది నియమించడంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందన్నారు. వర్సిటీలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైం దన్నారు. కేవలం వచ్చే ఎన్నికల్లో ఓట్లు కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కుల వృత్తులు, చేతి వృత్తులకు కేసీఆర్ లక్ష రూపాయల సహాయం ప్రకటించారని విమర్శించారు.దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ మోసాలను ప్రజలు గుర్తించాలన్నారు.అధికారాన్ని అడ్డంపెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్న బారాసా నేతలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.

## షా, నడ్డాలను.. చంద్రబాబు

# కలిస్తే తప్పేంటి?

## గతంలో మమతా బెనర్జీ, స్టాలిన్, నితీష్ వంటి ప్రతిపక్ష పార్టీల నేతలను కూడా మోదీ, అమిత్ షా కలిశారు కదా?

హైదరాబాద్ - విశాల భారతి

తెలుగుదేశం పార్టీతో భారతీయ జనతా పార్టీ పొత్తుకు సిద్ధమైందని వచ్చిన వార్తలు ఊహాగానాలేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొట్టిపారేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాలను చంద్రబాబు కలిస్తే తప్పేముందని ప్రశ్నించారు. గతంలో మమతా బెనర్జీ, స్టాలిన్, నితీష్ కుమార్ వంటి ప్రతిపక్ష నేతలను కూడా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమిత్ షా కలిసిన విషయాన్ని గుర్తు చేశారు. దేశాభివృద్దే బీజేపీ లక్ష్యమని అన్నారు. ఆదివారం ఉదయం వివిధ జిల్లాల నేతలతో బండి సంజయ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో నెలాఖరు వరకు జరిగే 'మహాజన్ సంపర్క్ అభియాన్' కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. గడప గడపకూ బీజేపీ పేరుతో కేంద్ర ప్రభుత్వ ఫలాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అందుకోసం కార్యక్రమాలను మరింత ఉధ్రుతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాలతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సమావేశమైన నేపథ్యంలో టీడీపీతో బీజేపీ పొత్తుకు సిద్ధమైనట్లుగా ఈరోజు మీడియాలో వచ్చిన వార్తలను పలువురు నేతలు బండి సంజయ్ వద్ద ప్రస్తావించగా అవన్నీ ఊహాగానాలేనని కొట్టిపారేశారు. అలాంటి వార్తలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ''కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జేపీ నడ్డాలను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిస్తే తప్పేముంది? దేశ సమగ్రాభివృద్దే బీజేపీ లక్ష్యం. రాష్ట్రాల అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడినే కాదు... మమత బెనర్జీ, స్టాలిన్, కేసీఆర్, నితీష్‌కుమార్ వంటి నేతలతో కూడా గతంలో మోదీ, అమిత్ షా సమావేశమయ్యారు. కేసీఆర్ మాదిరిగా ప్రజలను, ప్రతిపక్ష పార్టీలను కలవకుండా ప్రగతి భవన్ కే పరిమితమై తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టే నైజం బీజేపీది కాదు. చంద్రబాబుతో పొత్తు గురించి చర్చించారనడం ఊహాజనితమే''అని పేర్కొన్నారు.తెలంగాణలో బీజేపీ గ్రాఫ్ పెరుగుతోందన్నారు. పార్టీని దెబ్బతీసేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ సహా మరికొన్ని శక్తులు ప్రత్నిస్తున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం, కమ్యూనిస్టు పార్టీలంతా కలిసే పోటీ చేయబోతున్నాయన్నారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పాలనపట్ల విసిగిపోయారని, బీజేపీవైపు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమన్నారు.




# టీజేఎస్‌ను విలీనం చేస్తా..

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ అసెంబ్లీకి ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్నాయి. దీంతో అధికార , ప్రతిపక్ష పార్టీలు వ్యూహప్రతివ్యూహాల్లో నిమగ్నమయ్యాయి. బీఆర్ఎస్ ముచ్చటగా మూడోసారి అధికారాన్ని నిలబెట్టుకునేందుకు అన్ని రకాల అస్త్రాలను ప్రయోగించడానికి సిద్ధం చేసుకుంది. బీఆర్ఎస్‌ను ఎలాగైనా గద్దె దించాలనే లక్ష్యంతో ప్రతిపక్షాలు కూడా సీరియస్‌గా ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తన పార్టీ విలీనంపై ప్రొఫెసర్ కోదండరామ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2018 ఎన్నికలకు ముందు ప్రొఫెసర్ కోదండరామ్ నేతృత్వంలో తెలంగాణ జనసమితి అనే పార్టీ ఆవిర్భవించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ, వామపక్షాలతో పాటు కోదండరామ్ పార్టీ కూడా పొత్తులో ఉంది. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరామ్ వల్ల రాజకీయ ప్రయోజనం వుంటుందని ఆశించినప్పటికీ, కేసీఆర్ వ్యూహాల ముందు ఎవరూ నిలవలేకపోయారు. మరోసారి కేసీఆర్ సర్కార్ ఏర్పడడంతో కోదండరామ్ పార్టీ ఉన్నాలేనట్టుగా తయారైంది. అడపాదడపా తప్ప, కోదండరామ్ రాజకీయ కార్యకలాపాలేవీ జరగడం లేదు. సూర్యాపేటలో నిర్వహించిన పార్టీ ప్లీనరీ సమావేశాల్లో కోదండరామ్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఎలాంటి రాజకీయ నిర్ణయాన్ని అయినా తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. అవసరమైతే పార్టీని విలీనం చేయడానికి కూడా సిద్ధమని ఆయన స్పష్టం చేయడం రాజకీయంగా సంచలనం రేకెత్తిస్తోంది. కోదండరామ్ ఏ పార్టీలో విలీనం చేస్తారనే చర్చకు తెరలేచింది. బీఆర్ఎస్‌ను ఓడించడమే లక్ష్యంగా కోదండరామ్ తన పార్టీని విలీనం చేయొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే తెలంగాణలో ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బీజేపీ వేర్వేరుగా పోటీ చేయడం వల్ల అంతిమంగా బీఆర్ఎస్‌కు ఉపయోగపడుతుంది. మరి కేసీఆర్‌ను గద్దె దించేందుకు ఏ రాజకీయ పార్టీ సరైన వేదికగా కోదండరామ్ ఎంచుకుంటారో చూడాలి.

# .. కటకం సుదర్శన్ కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

సుదర్శన్‌పై హత్య కేసు సహా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 17 క్రిమినల్ కేసులు ఉన్నాయి. రెండేండ్ల క్రితం ఛత్తీస్‌గడ్‌లోని దంతేవాడలో సీఆర్‌పీఎఫ్ జవాన్లపై జరిగిన మావోయిస్టుల దాడిలో సుదర్శన్ హస్తం ఉన్నది. ఈ దాడిలో 70 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు చనిపోయిన విషయం తెలిసిందే. ఇక గత నెల 28న ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ నాయకులపై జరిగిన దాడికి పథక రచన చేసింది ఆయననేని పోలీసులు అనుమానిస్తున్నారు. గత మూడు దశాబ్దాలుగా యాన ఉత్తర తెలంగాణ నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని దండకార్యణంలో ఉన్న ఆదివాసీ ప్రాంతాల్లో మావోయిస్టు ఉద్యమాన్ని ముందుండి నడిపిస్తున్నారు. ఆయన సతీమణి, మావోయిస్టు నాయకురాలు సాధన గత కొన్నేండ్ల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందింది.

# విలీనమయ్యేదెవరూ?

(మొదటిపేజీ తరువాయి)

**అవసరమైతే తన పార్టీ విలీనానికైనా సిద్ధమేనని సంచలన ప్రకటన చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నేరవేర్చేందుకు ఏ నిర్ణయానికైనా తాను సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. సూర్యాపేటలో జరుగుతోన్న తెలంగాణ జనసమితి మూడవ ప్లీనరీ సమావేశాల్లో పాల్గొన్న ఆయన ఈ కామెంట్స్ చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని.. బీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలు కలిసి పని చేయాలని సూచించారు. ఇలా పార్టీ విలీనంపై ఆయన చేసిన కామెంట్స్ తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. గత కొంత కాలంగా కోదండరాం తన పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్‌ను ఎదుర్కొనేందుకు టీజేఎస్‌ను కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయబోతున్నారంటూ వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో పార్టీ విలీనానికి తాను సిద్ధమేనని కోదండరాం ప్రకటించటం ఇప్పుడు తెలంగాణ పాలిటిక్స్‌లో టాక్ ఆఫ్ ది టాఫిక్‌గా మారింది. ఆయన ఏ పార్టీలో విలీనం చేయబోతున్నారు.. ఏ ఉద్దేశ్యంతో కామెంట్స్ చేశారనేది చర్చనీయాంశమైంది.**

# ఎండిన పాలమూరు పండింది..

## స్వరాష్ట్రంలో మారిన ముఖచిత్రం.. కలెక్టర్ ఎస్ వెంకటరావు అనుభవాలివీ

మహబూబ్‌నగర్ జిల్లాలో 2014కు పూర్వం ఎటుచూసినా కొండలు, గుట్టలు, ఎడారిని తలపించే భూములు, నీళ్ల కోసం నోరు తెరిచిన బీళ్లు, ఎండిన చెరువులు, బావులు, కనుచూపుమేరలో కనిపించని నీరు, బతుకుతెరువు కోసం ఆరాటపడే జనం, ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో పొట్ట చేత పట్టుకుని ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే ప్రజలు, రెండు పూటలా తిండి దేవుడెరుగు, కనీసం ఒక పూట దొరికితే చాలు అనుకునే పరిస్థితి. సాగునీరు లేక, కనీసం తాగేందుకు చుక్క నీరు లేక, అక్షరం ముక్క రాక, దిక్కుతోచని పరిస్థితి పాలమూరు ప్రజలది. మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణ,తుంగభద్ర నదులు ఉన్నప్పటికీ చుక్క నీరు కూడా ఉపయోగించుకోలేని నిస్సహాయస్థితి అక్కడి ప్రజలది.

రెండు నదుల మధ్య నడిగడ్డగా పేరు పొందినప్పటికీ సాగునీరు కాదుకదా కనీసం తాగడానికి కూడా గుక్కెడు మంచినీళ్లు లేక అల్లాడిపోయే జనాన్ని చూస్తే ఎవరికైనా బాధకలగక మానదు. అలాంటిది నీళ్ల కోసం, నిధుల కోసం, ఉద్యోగాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంతో అంతా మారిపోయింది. ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మహబూబ్‌నగర్ లాంటి జిల్లా లోనే కాక ఇలాంటి ప్రాంతాలను బాగు చేసేందుకు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేశారు. జలం కోసం, జనం కోరిక తీర్చేందుకు అందిన అవకాశాన్ని అందిపుచ్చుకొని మహా యజ్ఞాన్ని చేసింది రాష్ట్రప్రభుత్వం. ముఖ్యంగా జలసంరక్షణ కార్యక్రమాలతో పాటు, హరితహారం, చెక్ డ్యాములు, ఊట కుంటలనిర్మాణం, చెరువుల పునరుద్ధరణ, మిషన్‌కాకతీయ, మిషన్‌ భగీరథ వంటి ఎన్నో పనులను, కొత్తకొత్త పథకాలు తీసుకొచ్చింది.

**రాష్ట్ర ఏర్పాటు తరువాత పెనుమార్పులు**

2014 తర్వాత పెను మార్పులు సంభవించాయి. మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో జిల్లా కలెక్టర్‌గా నా ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం చేపట్టిన నీటిసంరక్షణ కార్యక్రమాల వల్ల భూగర్భ జలాలు అనూహ్యంగా పెరిగాయి. 2014 డిసెంబర్ నుంచి 2022 డిసెంబర్ వరకు జిల్లాలో 8.89 మీటర్ల మేర భూగర్భ జలాల పెరుగుదల నమోదవటం అతి ముఖ్యమైన విషయం. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించడం, పూడిక తీయడం, ఆధునికీకరించడం ద్వారా జలసంరక్షణ కింద చిన్న చిన్న ఊట కుంటలు, అన్ని వాగులపై చెక్ డాములు నిర్మించి వర్షం ద్వారా పడిన ప్రతి నీటిబొట్టును ఉపయోగించుకునే విధంగా, భూమిలోకి ఇంకిపోయే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. దీంతో భూగర్భ జలాలు అనూహ్యంగా పెరిగాయి.



**పెరిగిన సాగు విస్తీర్ణం**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి విస్తీర్ణం చాలా తక్కువ. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాగునీటి వసతులు పెరగటం వల్ల 2014వరకు ఉమ్మడి జిల్లాలో ఉన్న 2 లక్షల 18 వేల ఎకరాల విస్తీర్ణం 202223 నాటికి ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే 3 లక్షల 62 వేల ఎనిమిది వందల ఎకరాలకు పెరిగింది. జిల్లాలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలతోపాటు, పరిశ్రమలను కూడా ప్రోత్సహించటం వల్ల యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు లభించాయి. జిల్లాలో వ్యవసాయ రంగంలో కూడా అత్యంత వేగంగా మార్పులు వచ్చాయి. రైతులు వరితో పాటు, వేరుశనగ, పత్తి, మొక్కజొన్న, మిరప వంటి వాణిజ్యపంటలతోపాటు, డ్రాగన్ ఫ్రూట్, క్యారెట్, క్యాబేజీ, అంజీర్ వంటి పండ్ల తోటలు, పూలతోటలు, కూరగాయలను కూడా పండిస్తున్నారు. జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు, ఇతర దేశాలకు మామిడి వంటి ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి.

**పారిశ్రామికరంగం పరుగులు**

2014కు ముందు జిల్లాలో అన్ని పరిశ్రమలు కలుపుకొని రూ. 1,199.63 కోట్ల పెట్టుబడితో 1700 యూనిట్లు ఉండగా, 10,993 మందికి ఉపాధి దొరికింది. ఇప్పుడు రూ.4,274 కోట్ల పెట్టుబడితో పరిశ్రమల సంఖ్య 2,596కు పెరిగి 27,000 మంది ఉపాధి పొందారు. ఐటీ కారిడార్ రావటంతో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మార్గం ఏర్పడింది. అమరరాజా వంటి కంపెనీ రాకతో పదివేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. హన్వాడ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న ఫుడ్ పార్క్ వల్ల ఇంకా మరింత మందికి ఉపాధి దొరికే అవకాశం ఏర్పడింది. దీంతోపాటు, జిల్లాలో చిన్న తరహా పరిశ్రమలను అభివృద్ధి చేయటంలో భాగంగా ప్రత్యేకించి మహిళలు, యువతకు నైపుణ్య అభివృద్ధి సంస్థలను, కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి వివిధ వృత్తులలో శిక్షణ ఇచ్చేందుకు 'న్యాక్' వంటి సంస్థలను కూడా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశారు. పట్టణంలోని ప్రతి వీధిలో మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ వంటి వాటితోపాటు, యువతకు నిర్మాణరంగంలో పనిచేసే నైపుణ్యాన్ని సాధించేందుకు 'న్యాక్' ద్వారా శిక్షణ ఇప్పించే ఏర్పాట్లను చేపట్టారు. జిల్లాలో మత్స్యశాఖ కూడా ఎంతో అభివృద్ధి సాధించి మత్స్యకారుల కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నది. ఇప్పుడు ప్రభుత్వమే ఉచితంగా 100% రాయితీపై అన్ని నీటి వనరులు, రిజర్వాయర్లలో చేప పిల్లలను పెంచుతున్నది .2016 నుంచి ఇప్పటివరకు సుమారు 1,017 లక్షల చేప పిల్లలను వదిలారు. మత్స్య పారిశ్రామిక సహకారసంఘాలను ప్రోత్సహించటం ద్వారా జిల్లాలో ఎన్నడూ లేని విధంగా చేపల ఉత్పత్తి పెరిగి ప్రజలకు అతి తక్కువ ధరలో చేపలు దొరికే అవకాశం కలిగింది.

**రివర్స్ వలసలు**

వివిధ రంగాలలో నిరుద్యోగ యువతకు శిక్షణ వంటి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా వలసలు తగ్గిపోయాయి. ఇప్పుడు ఇతర రాష్టాల నుంచి మహబూబ్‌నగర్ జిల్లాకే వలసలు వస్తున్నారంటే ఆశ్చర్యం వేయక మానదు. పనుల కోసం ఒడిశా, బీహార్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్టాల నుంచి వేలాది మంది కూలీలు మహబూబ్‌నగర్ జిల్లాకు వలస వస్తున్నారు. ఇప్పుడు జిల్లాలో ఎక్కడ చూసినా నీటితో కళకళలాడుతున్న పచ్చనిపంట పొలాలు కనిపిస్తున్నాయి.

**పాఠశాలలకు మహర్దశ**

అక్షరాస్యతలో కూడా జిల్లాలో ఎంతో మార్పు వచ్చింది. రాష్ట్రప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలకు మహర్దశను తీసుకువచ్చింది. మన ఊరుమన బడి కింద రూ.116 కోట్ల ఖర్చుతో 291 పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణం, టాయిలెట్లు, తాగునీరు, ఫ్యాన్లు, డైనింగ్, కిచెన్ షెడ్లు, తాగునీటి నల్లాలు, పెయింటింగ్, గ్రీనరీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నది లక్ష్యం కాగా ఇప్పటికే సుమారు 190 పాఠశాలల్లో పనులు పూర్తికావస్తున్నాయి. మిగతా పాఠశాలల్లో కూడా త్వరలోనే పనులు పూర్తవుతాయి.

# పర్ క్యాపిటలో మనమే పర్ఫెక్ట్

(మొదటిపేజీ తరువాయి)

ఈ రెండింటి విషయంలో ఎక్కడో ఉన్న మనం చాలా పురోగమించం. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలను దాటేసి వెళ్లిపోయాం. మనందరి సమిష్టి కృషి వల్లే ఇది సాధ్యమైంది. దీంతో పొంగిపోవద్దు. చాలా పేదరికం ఉంది. దళిత జాతి, గిరిజన జాతి, వెనుకబడి తరగతుల్లో నిరుపేదలు ఉన్నారు. జరగాల్సింది చాలా ఉంది. ఇదే పట్టుదల, కృషితో ముందుకు పోయి మన సోదరులుగా ఉన్న దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులు, అగ్ర వర్ణాల్లో ఉన్న నిరుపేదలను సమాన స్థాయికి తీసుకుపోవాలి. ఎన్నికల తర్వాత ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. గతంలో తాగు, కరెంట్, సాగునీటి సమస్యలు ఉండేవి. వీటన్నింటిని 9 ఏండ్లలో అధిగమించాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంది కాబట్టి.. భవిష్యత్ కోసం పురోగమించాలి. బాగా కష్టపడి పేదరికాన్ని తరిమేయాలి. దేశానికే తలమానికంగా ఉండాలి. పోడు భూముల పంపిణీని బ్రహ్మాండంగా నిర్వహించాలి. ఈ సీజన్ నుంచే రైతుబంధు అందించే పనిలో ప్రభుత్వం ఉంది. వారి బ్యాంకు ఖాతాలు సేకరించాలి. మానవీయ కోణంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం. మహారాష్ట్ర ప్రజలు మన పథకాలను చూసి తెలంగాణ మోడల్ కావాలని కోరుతున్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు

జూన్-5

పకృతి వినాశనంతో మానవ మనుగడ ప్రశ్నార్థకం
ఇప్పటికైనా కళ్లు తెరుద్దాం... కాలుష్యాన్ని అరికడుదాం
పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం భవిష్యత్తు తరాలను కాపాడుకుందాం...






ఏనుగుల శంకర్ రెడ్డి
గ్రీన్ సోషల్ సర్వీస్ సొసైటీ చైర్మన్
Regd. No.53/2021
సెల్: 7702375641

హెడ్ ఆఫీస్: 2-42, నారపల్లి, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ.
Regd Office పెరమండ్ల బావి, అమ్మనబోల్లు (V), నార్కెట్‌పల్లి (M), నల్లగొండ, తెలంగాణ.

# కేసీఆర్ కనిపించని నాలుగో సింహం

- అడబిడ్డల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం
- తెలంగాణ స్ఫూర్తితో 18 రాష్ట్రాల్లో షీ టీమ్స్
- రాష్ట్రం సురక్షితంగా ఉండడంతో పెట్టబడులు వరద
- మహిళా భద్రత సంబరాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




**హైదరాబాద్ - విశాల భారతి** సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఆడబిడ్డల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్రంలోని మహిళల భద్రత బాధ్యతను సీఎం కేసీఆర్ తీసుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. రాష్ట్రంలో మనకు కనిపిస్తున్న పోలీసులు మూడు సింహాలైతే కనపడకుండా వాళ్ల వెనుక ఉండి నడిపించే నాలుగో సింహం సీఎం కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ లో హోం శాఖ నిర్వహించిన మహిళా సురక్ష సంబరాల్లో కవిత పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణలో ఆడబిడ్డలకు ప్రాధాన్యత ఇచ్చే మంచి సంస్కృతి ఉందని తెలిపారు. రాష్ట్రంలోని ఆడపిల్లల భద్రత, సంక్షేమ బాధ్యతలను సీఎం కేసీఆర్ తీసుకున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రం ఏర్పడిన కొద్దికాలంలోనే షీ టీమ్స్ ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆడపిల్లలపై కన్నెత్తి చూస్తే తాటీస్తామన్న సందేశాన్ని ఇచ్చి దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని చెప్పారు. తెలంగాణను స్ఫూర్తిగా తీసుకొని 18 రాష్ట్రాలు షీ టీమ్స్ ను ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్రంలో మనకు కనిపిస్తున్న పోలీసులు మూడు సింహాలైతే కనపడకుండా వాళ్ల వెనుక ఉండి నడిపించే నాలుగో సింహం సీఎం కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ ఏర్పడితే ఇది నక్సలైట్ల రాజ్యం అవుతుందని, రౌడీ రాజ్యం అవుతుందని, మతకల్లోలాలు జరుగుతాయని కొందరు అవహేళనగా మాట్లాడిన మాటలు పటాపంచలయ్యాయని స్పష్టం చేశారు. గత 9 ఏళ్లలో ఒక్క రోజు కూడా కర్ఫ్యూ లేదని, ఒక్క మతకల్లోలం జరగలేదని వివరించారు. పోలీసులు అద్భుతమైన భద్రత అందిస్తున్న కారణంగా ఇవాళ రాష్ట్రానికి పెట్టుబడులు వరదలాగా వస్తున్నాయని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా అర్ధరాత్రి 12 గంటలకు ఆడపిల్లలు ధైర్యంగా రోడ్లపై నడిచివెళ్లే పరిస్థితి ఉందని, ముఖ్యంగా హైదరాబాద్ 100 నెంబరుకు ఫోన్ చేస్తే 7 నిమిషాల్లో పోలీసులు వస్తారని, గ్రామీణ ప్రాంతాల్లో 14వ నిమిషంలో పోలీసులు బాధితుల వద్దకు చేరుతున్నారని వివరించారు. ఇన్ని విజయాలు సాధిస్తున్న పోలీసులకు ప్రజానికం తరపున కవిత వందనాలు తెలియజేశారు.



## జైన భవన్ నిర్మాణానికి శంకుస్థాపన

**హైదరాబాద్ - విశాల భారతి** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పని చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. ఆదివారం ఉప్పల్ భగాయత్ లో జైన భవన్ కోసం కేటాయించిన 2 ఎకరాల స్థలంలో భవన నిర్మాణ పనులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. భవన నిర్మాణానికి మంత్రి శ్రీనివాస్ యాదవ్ 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుభాష్‌రెడ్డి, సుదీర్ రెడ్డి, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, జైన్ సేవా సంఘ్ అధ్యక్షులు యోగేష్, హిమాన్షు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ఉద్యోగ, వ్యాపారాల రిత్యా నగరానికి వచ్చి నివసిస్తున్నారని, వారందరికి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వం అండగా ఉంటూ అభివృద్ధికి సహకరిస్తుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంస్కృతి, ఆచారాలను ప్రభుత్వం గౌరవిస్తుందని తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలనే లక్ష్యంతో ప్రైవేట్ దేవాలయాలకు కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందని వివరించారు. సముద్రంలో వృధాగా కలుస్తున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచనతో అతిపెద్ద కాళేశ్వరం ప్రాజెక్ట్ ను నిర్మించినట్లు తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా 1200 కోట్ల రూపాయల వ్యయంతో యాదాద్రి దేవాలయాన్ని కేసీఆర్ ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం నిర్మించిందని చెప్పారు. తమ ప్రభుత్వం నిరంతరం అభివృద్ధి, సంక్షేమం కోసం పని చేస్తూ ప్రజల మన్ననలను పొందుతుందని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని, అభివృద్ధికి సహకరించడం లేదని విమర్శించారు. ప్రతి పక్ష పార్టీలు, ప్రశ్నించిన వారిని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని దర్యాప్తు సంస్థలతో వేదింపులకు పాల్పడుతుందని ధ్వజమెత్తారు. కేంద్రమంత్రిగా ఎన్నికైన 4 సంవత్సరాలలో తనను గెలిపించిన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారో కిషన్ రెడ్డి చెప్పగలరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రభుత్వం శాంతిభద్రతలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న కారణంగానే వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. హైదరాబాద్ నగరంలో నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలకు దేశంలోనే ఎంతో ప్రత్యేక గుర్తింపు ఉందని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. అన్నికుల సంఘాలకు ఆత్మ గౌరవ భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వం భూమి, నిధులు ఇస్తుందని, అందులో భాగంగానే జైన భవనం కోసం కూడా సుమారు 100 కోట్ల రూపాయల విలువైన 2 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎన్నో సంవత్సరాల నుండి పేద, మద్య తరగతి ప్రజలకు అతి తక్కువ ధరలకే వైద్య సేవలు అందిస్తున్నదని అన్నారు. మాసాబ్ ట్యాంక్ లోని ప్రభుత్వ లీజు స్థలంలో నిర్వహిస్తున్న మహావీర్ హాస్పిటల్ కు ప్రస్తుతం ఉన్న స్థలాన్ని లీజుపై కాకుండా హాస్పిటల్ కే ముఖ్యమంత్రి కేసీఆర్ కేటాయించారని తెలిపారు. ఈ భూమి విలువ ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం 300 కోట్ల రూపాయల వరకు ఉంటుందని పేర్కొన్నారు.



## లింగాయత్ ర్యాలీని బహిష్కరించినందుకు ధన్యవాదాలు

**హైదరాబాద్-విశాల భారతి** వీరశైవ లింగాయత్ స్వామీజీలు, శివచార్యుల పిలుపు మేరకు లింగాయత్ ర్యాలీని బహిష్కరించి వీరశైవ హింధూ ధర్మాన్ని కాపాడిన తెలంగాణ వీరశైవ లింగాయత్ సోదరులకు వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షులు అశోక్ ముస్తపురే ధన్యవాదాలు తెలిపారు. తమ పిలుపును గౌరవించిన వారందరికీ వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమన్వయ సమితి సదా వెన్నంటి అండగా ఉంటుందని, అతిత్వరలో ఓబీసీ సైతం సాధిస్తామని పేర్కొన్నారు. వీరశైవ లింగాయత్ లకు ప్రతినిధులమని చెప్పుకొనే కొందరి మాయమాటలు నమ్మకుండా విజ్ఞతతో ఆలోచించిన తెలంగాణ వీరశైవ లింగాయత్ బాంధవుల స్ఫూర్తితో మరింత ముందుకు వెళ్తామని ప్రకటించారు.

## ఋణ మపీ చేయకుండా రైతు దినోత్సవమా

**- పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి**



**హైదరాబాద్ - విశాల భారతి :** రైతులకు ఇచ్చిన ఋణ మాఫీ చేయక పోవడం వలన రైతులు ఆత్మహత్య లు చేసుకుంటుంటే రైతు దినోత్సవం జరుపుకోవడం సిగ్గు చేటుని పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అకాల వర్షా లతో ధాన్యం తడిసిపోయి బాధలో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం సంబరాలకు పిలుపునివ్వడమెంటని ప్రశ్నించారు. రైతు బంధు పేరిట నాయవంచనకు గురిచేసి సబ్సిడీ లను ఎత్తివేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల ఋణ మపి చేసి గిట్టుబాటు ధర అందిచి రైతు రాజ్యం తెస్తామని అయన హామీ ఇచ్చారు.

# జగన్ గల్లా పట్టుకోండి

- సమస్యలపై నిలదీయండి
- మేం గెలిస్తే బలిజలకు ప్రాధాన్యం
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పిలుపు




**విశాలభారతి, ఏపీ:** సీఎం జగన్ కాలర్ పట్టుకుని నిలదీయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. "సీఎం సొంత జిల్లా అంటే ఎలా ఉండాలి, అభివృద్ధి చెందాలి. కేవలం జయంతి, వర్ధంతికి తప్ప కడప జగన్‌కు గుర్తుకు రావడం లేదు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుని పోతే బాధితులకు పరిహారం అందలేదు. 2014 ఎన్నికల్లో టీడీపీ ఒక్క సీటు గెలిపించి ఇచ్చినా అభివృద్ధి చేసి చూపాం. పులివెందులకు నీళ్లిచ్చాం. కుప్పంలో చంద్రబాబు ఇల్లు కట్టుకునేందుకు దరఖాస్తు చేసుకుంటే ఆరునెలలుగా అనుమతే ఇవ్వలేదు. మా పాలనలో ఎక్కడా వివక్ష చూపలేదు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాల్లో కనీసం రెండు ఎంపీ, 7 అసెంబ్లీ సీట్లు గెలిపించండి, అభివృద్ధి చేసి చూపిస్తం, చేయకపోతే కాలరు పట్టుకుని నన్ను నిలదీయండి, జగన్ మాదిరి ముఖ్యమంత్రిని కాల్చేయండి, ఉరి తీయండి అనను ఎందుకంటే సీఎం పదవికి నేను గౌరవమిస్తాను కానీ జగన్‌కు గౌరవమివ్వను. ఒక్క ఛాన్స్ అని అవకాశమిస్తే రాష్ట్రాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. టీడీపీ అంటేనే అభివృద్ధి. నేను మంత్రిగా ఉన్నప్పుడు 25 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేశాం, వీధిలైట్లు వేశాం, ఇప్పుడు వీధిలైట్లు కాలిపోతే మార్చేవారు లేరని లోకేశ్ దుయ్యబట్టారు.

**బలిజలకు ప్రాధాన్యం ఇస్తాం**

రాయలసీమలో బలిజలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకువచ్చింది టీడీపీ హయాంలోనే అని, కాపులకు గతంలో అమలు చేసిన 5 శాతం రిజర్వేషన్‌కు కట్టుబడి ఉన్నామని టీడీపీ లోకేశ్ ప్రకటించారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఆదివారం కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గంలోని భూమయ్యగారిపల్లె విడిది కేంద్రం వద్ద బలిజలతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజలు తమకు రాజకీయంగా, ఆర్థికంగా ప్రాధాన్యత కల్పించాలంటూ లోకేశ్ దృష్టికి తెచ్చారు.

## ఆనంపై దాడికి యత్నం



**విశాలభారతి, ఏపీ:** నెల్లూరుకు చెందిన టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి ప్రయత్నించారు. బైకులపై వచ్చిన 10 మంది యువకులు వెంకటరమణారెడ్డిపై దాడిచేసేందుకు వెంట కర్రలు కూడా తెచ్చుకున్నారు. నెల్లూరు ఆర్టీఏ కార్యాలయంలో నుంచి వెంకటరమణారెడ్డి బయటకు వస్తున్న సమయంలో కొందరు దాడికి యత్నించారు. ఆ సమయంలో అక్కడే ఉన్న టీడీపీ కార్యకర్తలు ప్రతిఘటించారు. దాంతో దుండగులు కర్రలు, బైకులను అక్కడ వదిలేసి పరారయ్యారు.

వెంకటరమణారెడ్డిని టీడీపీ నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరామర్శించారు. వెంకటరమణారెడ్డిపై దాడికి యత్నించింది వైసీపీ కార్యకర్తలేనని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇటీవల జగన్‌కు వ్యతిరేకంగా వెంకటరమణారెడ్డి పెట్టిన ఒక ప్రెస్‌మీట్ ఇందుకు కారణమై ఉంటుందని భావిస్తున్నారు. ఇటీవల ప్రెస్‌మీట్‌లో జగన్, ఆయన సతీమణి గురించి ఈయన కొన్ని వ్యాఖ్యలు చేశారు. జగన్ చెప్పుల ఖరీదుపైన విమర్శలు చేశారు. ఆ ప్రెస్‌మీట్‌లో వెంకటరమణారెడ్డి వాడిన భాష కాస్త అభ్యంతరకరంగానే ఉంది. ఆ కారణంగానే దాడికి యత్నించారేమోనని టీడీపీ నేతలు భావిస్తున్నారు. నెల్లూరు లాంటి చోట కూడా పట్టపగలు దాడులు చేసే సంస్కృతిని జగన్ తీసుకొచ్చారని టీడీపీ నేత సోమిరెడ్డి విమర్శించారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. అటు ఈ దాడియత్నంపై నారా లోకేష్ స్పందించారు. వెంకటరమణారెడ్డిపై దాడిని ఖండిస్తున్నట్టు చెప్పారు.



## హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం..

హైదరాబాద్‌లో ఆదివారం సాయంత్రం పలుప్రాంతాల్లో వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ దంచికొట్టగా.. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఈదురుగాలులతో పలుచోట్ల వర్షం కురిసింది. రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, లింగంపల్లి, తెల్లాపూర్, నిజాంపేట, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, గాజులరామారం, కూకట్‌పల్లి, చింతల్, బాలానగర్, మాదాపూర్, కొండాపూర్, కొంపల్లి, అల్వాల్, బొల్లారం, యాప్రాల్, నేరెడ్‌మెట్‌తో పాటు పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది.వానతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రతతో ఉక్కపోతతో ఇబ్బందులుపడ్డ జనం వర్షం కురవడంతో కాస్త ఉపశమనం కలిగినట్లయ్యింది. హైదరాబాద్ నగరంతో పాటు నిజామాబాద్, వికారాబాద్ జిల్లాల్లోని పలు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసింది.

## 'అభివృద్ధి పథంలో ఇబ్రహీంపట్నం'

**విశాల భారతి, తుర్కయంజాల్:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ 8వ వార్డు పరిధి మన్నెగూడ ఎన్ఎస్ఆర్ నగర్, 20వ వార్డు పరిధి రాగన్నగూడలో సుమారు రూ.4.94కోట్ల వ్యయంతో చేపట్టిన సీసీ, బీటీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్, కేటీఆర్ సహకారంతో నియోజకవర్గానికి వివిధ కంపెనీలు వచ్చాయన్నారు. ఫార్మాసిటీలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఇబ్రహీంపట్నం ప్రాంతంలో ఏర్పాటవడం శుభపరిణామన్నారు. కంపెనీల ఏర్పాటుతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లబించాయన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, నాలుగు మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మసత్తయ్య, వంగేటి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు వేముల అమరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ కల్యాణ్‌నాయక్, కౌన్సిలర్లు మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, నక్క శివలింగం గౌడ్, కీర్తనా విజయానంద్‌రెడ్డి, సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, ముత్యం రెడ్డి, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, ఏనుగు ఆనంద్ రెడ్డి, సామ సంజీవరెడ్డి, చెవుల దశరథ, చెవుల శ్రీశైలం, గుండ్ల రాజిరెడ్డి, కొంతం యాదిరెడ్డి, ఆర్ల కృష్ణ, మేతరి శంకర్, జొన్నాడ సుదర్శన్ రెడ్డి, కొల్లూరు నిరంజన్ రెడ్డి, 9వార్డు ప్రధాన కార్యదర్శి శ్యామల సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## గ్రీన్ ఫార్మ సిటీ నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం

**రంగారెడ్డి - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మసిటీ కి కట్టుదిట్టమైన భద్రత నేపద్యంలో యాచారం మండలంలోని మేడిపల్లి నక్కర్త గ్రామంలోహైదరాబాద్ గ్రీన్ ఫార్మ సిటీ నూతన పోలీస్ స్టేషన్ ను ఆదివారం రంగారెడ్డి జిల్లా బీఅర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి , మహేశ్వరం డిప్యూటీ పోలీస్ కమిషనర్ చింతమనేని శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. పూజ కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే కిషన్ రెడ్డి , డిసీపీ శ్రీనివాస్ ఈ స్టేషన్ ఇంచార్జ్ బాధ్యతా ఎస్ఐ ఒర్సు ప్రసాద్ కి అప్పగించారు. స్టేషన్‌కు ఒక సీఐ, ఎస్సైలతో పాటు మరో 25 మంది కానిస్టేబుళ్లను నియమించారు. సీఐ , ఎస్సైలకు ప్రత్యేక చాంబర్లను ఏర్పాటు చేశారు. ఈ స్టేషన్ పరిధిలోకి యాచారం మండలంలోని మేడిపల్లి, నానక్‌నగర్, తాడిపర్తి, కుర్మిద్ద, పిల్లిపల్లి, గొల్లగూడ, మంగలిగడ్డతండ, కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట, ఆకులమైలారం, పంజాగూడ, మాలగూడ, బేగరికంచ, వాయిల్లకుంటతండా, ముచ్చర్ల, ఉట్లపల్లి, సార్లరావులపల్లి, సాయిరెడ్డిగూడ, పోతుబండతండా, కడ్తాల మండలంలోని పల్లెచెల్కతండాలతో కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు.... ఈ సందర్భం గా ఎమ్మెల్లే కిషన్ రెడ్డి మాట్లాడుతూ ... మేడిపల్లి గ్రామంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయటం సంతోషకరమైన విషయం అన్నారు. ఫార్మ సిటీ ప్రారంభమవుతే యువకులకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని అన్నారు. త్వరలోనే పర్మినెంట్ బిల్డింగ్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఫార్మా సిటీ వల్ల ఈ ప్రదేశం అభివృద్ధి దశలో నడుస్తుందని అన్నారు. ఫార్మ సిటీ లోనే మెడికల్ కాలేజీ రానుందని చెప్పారు. పోలీస్ స్టేషన్ ఏర్పాటు తో సిఎం , హోం శాఖ మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకటా చారి , యాచారం సిఐ లింగయ్య,ఎంపీపీ కొప్పు సుకన్య , జెడ్పిటిసి చిన్నొళ్ళ జంగమ్మ , ఎస్ఐ లు వెంకట్ నారాయణ , గోపాల్ ,ఎంపిడివో విజయ లక్ష్మి , సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , ఎంపీటీసీ లు , పోలీస్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.









# అక్రమ రిజిస్ట్రేషన్లకు కు అడ్డా..

- బోధన్ సబ్ రిజిస్టర్ కార్యాలయం.
- ఏకంగా 120 నాన్ లేఅవుట్ ప్లాట్లకు అక్రమ రిజిస్ట్రేషన్.

**నిజామాబాద్ బ్యూరో -విశాల భారతి:** బోధన్ పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డాగా మారిందా అంటే అవుననే పలువురు విమర్శలు గుప్పిస్తు న్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడే విధంగా కొందరు అక్ర మార్కులు కొద్ది రోజుల కింద బోధన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంలో భారీ మొత్తంలో ముడు పులు ముట్టజెప్పి వారి పనులను సులువుగా, మూడు పువ్వులు, ఆరు కాయలుగా జరిపించు కున్నట్లుగా ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో మున్సిపల్ అధికారులు లే అవుట్ లేని ప్లాట్లను ఎవరు కొనుగోలు చేయరాదని బోర్డింగులు పెట్టి మరి ప్రకటనలు చేసిన విషయం తెలిసిందే. బోధన్ పట్టణంలోని .అయినప్పటికీ కొందరు వ్యక్తులు లే అవుట్ లేని ప్లాట్లను కొందరు వ్యక్తులకు అంటగట్టి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులతో సన్నిహితంగా మెదిలే వారి చేతులు తడిపి ఇదే అవకాశంగా వారి పనులను చక్క బెట్టు కున్నారని విమర్శలు వస్తు న్నాయి. దస్తావేజు లేఖరులు సైతం అక్రమ రిజిస్ట్రేషన్లకు తమవంతు పూర్తి సహకారం అందించారని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఒక్కో ప్లాట్ రిజిస్ట్రేషన్‌కు దాదాపు 11 నుంచి 45 వేల వరకు చేతులు మారినట్లు చర్చ జరుగుతోంది. మొత్తం మీద సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో లక్షల్లో ముడుపులు తీసుకుని పనులు పూర్తి కానిచ్చినట్లు విమర్శలు లేకపోలేదు. గత రెండు నెలల కాలంలో 120వరకు ఈ రిజిస్ట్రే షన్ లు జరిగినట్లు సమాచారం. బోధన్ పట్టణంలోని రాకాసీ పేట్, నర్సాపూర్ రోడ్డు, పాండు పారం తర్వా ప్రాంతాలలోని లే అవుట్ లేకుండా కొందరు వ్యక్తులు వందల సంఖ్యలో ప్లాట్లను విక్రయించి రిజిస్ట్రేషన్ చేయించి కోట్ల రూపాయలు దండుకున్నట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తు న్నారు. నాన్ లేఅవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్‌పై తీవ్రంగా ఒత్తిడి తెచ్చినట్లు తెలిసింది. రిజిస్ట్రేషన్ల తరువాత సిబ్బంది సెలవులో వెళ్లినట్లు తెలిసింది. ఇప్పటికి చాలా మంది సెల్ఫ్ అసెస్మెంట్ కింద ఇంటి నెంబర్ల అధారంగా రిజిస్ట్రేషన్ శాఖకు చాలన్‌లు కట్టినట్లు తెలిసింది. ప్రజాప్రతినిధుల ద్వారా ఒత్తిడి తెస్తుండటంతో అక్కడ రిజిస్ట్రార్‌గా చేయడానికి అందరు భయపడు తున్నారన్నారు. ఇంత బహిరంగంగా అవినీతి జరుగు తుంటే అధికారులు కన్నెత్తి చూడకపోవడం ఏంటని సంబంధిత డివిజన్, జిల్లా అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తు న్నారు. సంబంధిత ఉన్నతాధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టి కార్యాలయంలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ల ఆరోపణలు వాస్తవమా లేక అవాస్తవమా అని నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుకుంటున్నారు. అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్ల కుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వ్యక్తి తలపై బండరాయితో మోది వ్యక్తి దారుణ హత్య.

**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి** : నిజామాబాద్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. నిద్రిస్తున్న వ్యక్తిపై గుర్తుతెలియని వ్యక్తులు బండరాయితో మోది దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన మోపాల్ మండలం న్యాల్కల్ గ్రామంలో ఆదివారం ఉదయం వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మోపాల్ మండలంలోని న్యాల్కల్ గ్రామానికి చెందిన కట్ట రమేష్ (47) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే రోజులాగే ఇంటి శనివారం దాబాపైన నిద్రించాడు. అర్ధరాత్రి దాటాక గుర్తుతెలియని వ్యక్తులు కట్ట రమేష్ తలపై బండరాయితో కొట్టి దారుణంగా హత్య చేశారు. ఉదయం చూసిన గ్రామస్తులు మోపాల్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న సౌత్ రూరల్ సిఐ సురేందర్ రెడ్డి, మోపాల్ ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేసి, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. అయితే శనివారం కట్ట రమేష్ అతని భార్యకు మధ్య గొడవ జరిగింది. అనంతరం ఆదివారం ఉదయం హత్యకు గురి కావడంతో, పోలీసులు విచారణ కొనసాగిస్తు న్నారు. భార్యాభర్తల మధ్య గొడవే హత్యకు కారణమా, లేక వివాహేతర సంబంధాలతో ఎవరైనా చేశారా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు.



## రైతులను ఘనంగా సన్మానించిన వేమూరి

**మునగాల - విశాలభారతి** : ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులను ఘనంగా సన్మానించిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏరువాక పౌర్ణమి పురస్కరించుకుని రైతులను ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ భూమి, పశువులను మొక్కడం భారతీయ సంస్కృతి సంప్రదాయమని తనలోని సారాన్ని ధాన్యంగా మార్చి భూమాత మనకు అందిస్తుందని ఆ సారాన్ని ఆహారంగా మార్చేందుకు మనిషి చేసే పవిత్ర యజ్ఞమే వ్యవసాయం అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలని అన్నారు. ప్రకృతి విపత్తులకు అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వాలు కేవలం ఆర్థిక సహాయాన్ని ప్రకటనకే మాత్రమే పరిమితం కాకుండా విపత్తు జరిగిన వెంటనే ఆర్థిక సహాయం అందించాలని రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను అందించాలని రైతులకు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీలో అందించాలని, రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర అందించేసి పండించిన ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని వెంటనే అమలు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. 55 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు నెలకు ఐదు వేల రూపాయలు ఫించన్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మ చిన్న వెంకన్న, రైతులు మంద వెంకటేశ్వర్లు, బొమ్మ శ్రీనివాస్, వీరబోయిన వెంకన్న, మీసాల మైసయ్య, మహిళా రైతు గడ్డం గోవిందమ్మ, దేవాలయం మెంబర్ వేల్పుగొండ నాగయ్య, వీరబోయిన అక్కులు, మీసాల కోటయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## 8న కల్నల్ సంతోష్ బాబు విగ్రహావిష్కరణ

**కోదాడ - విశాలభారతి:** వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మహావీరచక్ర కల్నల్ బిక్కుమళ్ళ సంతోష్ బాబు విగ్రహావిష్కరణకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్, ప్రోగ్రాం చైర్మన్ జగనీ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలో నాగుబండి రామ్మూర్తి నగర్, విష్ణు రామ్ సినిమా థియేటర్ ఎదురుగా ప్రధాన రహదారిపై ఈనెల 8న ఉదయం 9 గంటలకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రీ, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మేజర్ జనరల్ రంజిత్ సింగ్ మార్నల్ ల చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి సంతోష్ బాబు విగ్రహం వద్ద నివాళులు అర్పించాలని కోరారు.

## మంచిప్ప ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉంటాం

**నిజామాబాద్- బ్యూరో విశాలాభారతి** : మంచిప్ప ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉంటామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రజల్లో దిమాను నింపారు. సోమవారం మోపాల్ మండలంలోని మంచిప్ప రిజర్వాయర్‌ను బీఎస్పీ రాష్ట్ర చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సందర్శించారు. మంచిప్ప రిజర్వాయర్ నిర్మాణం వలన నిర్మాణం వలన ప్రస్తుతం 9 తండాలు, మూడు గ్రామపంచా యతీలు, పదివేల జనాభా 14 వందల ఎకరాల వ్యవసాయ భూమి, 8 వందల అడవి భూమి, మంచిప్ప రిజర్వాయర్లో కలిసిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాల పేరుతో ఎమ్మెల్యేలు ఎంపీలు దోపిడీకి ఎగబడ్డారని టిఆర్ఎస్ పార్టీపై తీవ్రంగా మండిపడ్డారు. మంచి పని రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచి రిడిజైనింగ్ చేసి ముంపు గ్రామాల ప్రజలను ఆదుకోవాలని ప్రవీణ్ కుమార్ టిఆర్ఎస్ ప్రభుత్వాని కోరారు. ఎమ్మెల్సీ కవిత, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌లు మంచిప్ప రిజర్వాయర్ కేటాయించిన నిధులలో కమిషన్లకే వీరిద్దరికి వెళ్లాయని ఎదవ చేశారు. రిజర్వాయర్ ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి ఒకటికి రెండింతల భూమిని బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వాలని ప డిమాండ్ చేశారు కోరారు. అలా కాదని, ముంపు గ్రామాల ప్రజలను జైల్లో పెడితే నేను సైతం వచ్చి ముంపు గ్రామాల ప్రజల కోసం పోరాడుతా నని ప్రజల్లో ధైర్యం నింపారు. మంచిప్ప ముంపు గ్రామాల్లో బైరాపూర్, మంచిప్ప, అమరాబాద్, తో పాటు తొమ్మిది తండాలో ఉన్నాయి. గ్రామాల్లో నివసిస్తున్న వారికి పునరావా సాలు నిర్మించి న్యాయం చేయాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం మొదలు పెట్టిన మంచిప్ప రిజర్వాయర్ పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. మంచిప్ప రిజర్వాయర్‌కు దాదాపు 2వేల 4 వందల కోట్లు నిధులు మంజూరయ్యాయని నిధులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఏం పనులు చేశారో చెప్పాలని తెలిపారు. ప్రజల్లో టిఆర్ఎస్ పార్టీ అంటే నమ్మకం పోయిందని, కేవలం అందులో పని చేస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపీలు కమిషన్ల కోసమే ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే దళితులను ముఖ్యమంత్రి చేస్తా అన్న చంద్రశేఖర రావు తానే ముఖ్యమంత్రి సీట్లో కూర్చొని ప్రగల్భాల్ పలుకుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది, బహుజన సమాజ్ పార్టీ అని ఎస్టి ,ఎస్సి,బిసి, మైనార్టీలు అందర్నీ ఏకం చేసుకుంటూ రాష్ట్రంలో 2024 సంవత్సరంలో బహుజన సమాజ్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఇంచార్జ్ కళా శ్రీనివాస్, తో పాటు బహుజన నాయకులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య ఫంక్షన్ హాలుకు భూమి కేటాయింపు

- ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి రుణపడి ఉంటామన్న ఆర్య వైశ్యులు



**ఆర్మూర్, విశాల భారతి** ఆర్మూర్ పట్టణంలో ఆర్య వైశ్య సామాజిక వర్గానికి ప్రత్యేకంగా ఫంక్షన్ హాలు నిర్మించడానికి 15వందల గజాల భూమిని కేటాయిస్తున్నట్లు పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రకటించారు. ఆర్మూర్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సామాజిక వర్గం ప్రతినిధులు ఆదివారం జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు తమకు ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని, నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జీవన్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన జీవన్ రెడ్డి వారికి 1500 గజాల స్థలం, నిర్మాణానికి 25 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తమ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి ఆర్యవైశ్య సామాజికవర్గం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

**జీవన్ రెడ్డి ని కలిసిన వంజరి సంఘం సభ్యులు**

ఆర్మూర్ నియోజకవర్గ వంజరి సంఘ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు వంజరి సంఘం కోసం చేపట్టిన ఫంక్షన్ హాలు నిర్మాణం గురించి చర్చించారు.

**ఆదర్శ కాలనీలో జీవన్ రెడ్డి పర్యటన**

**ఆర్మూర్ పట్టణంలోని ఆదర్శ కాలనీ**

(జర్నలిస్ట్ కాలనీ) లో ఆదివారం ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వచ్ఛ కాలనీ కార్యక్రమంలో స్థానికులతో కలిసి ఆయన పాల్గొని కాలనీ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

**కౌన్సిలర్లు గంగామోహన్ చక్రు,రంగన్నలకు పరామర్శ**

అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్మూర్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ గంగామోహన్ చక్రును ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం ఆయన గంగామోహన్ చక్రు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని జీవన్ రెడ్డి ఆకాంక్షించారు. అలాగే మున్సిపల్ కౌన్సిలర్ రంగన్న అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి ని ఇంటికి కూడా వెళ్లి పరామర్శించారు.

## పోలీస్ శాఖ సురక్ష దినోత్సవం



**మేడిపల్లి - విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు పోలీసు శాఖ సురక్ష దినోత్సవం మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గొవర్ధన గిరి ఆధ్వర్యంలో మేడిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సురక్ష దినోత్సవ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్కవెంకట్ రెడ్డి 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం రాష్ట్రప్రభుత్వం కృషిచేస్తున్నది. పదేండ్లలో పోలీసుశాఖలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. పోలీసువ్యవస్థను పటిష్ఠ పరిచేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఏదైనా నేరం జరిగిన సమయంలో పోలీసులు ఘటనాస్థలానికి వేగంగా చేరుకునేలా అవసరమైన నూతన వాహనాలను సమకూర్చారు. పోలీసులు అంటే ప్రజల్లో భయం వీడేలా ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను తీసుకువచ్చారు. మహిళలకు పోకిరీల బెడద నుంచి రక్షణ కల్పించేందుకు షీ టీములను ఏర్పాటు చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతోపాటు పోలీసులకు ఫుల్ పవర్స్ ఇచ్చి, పకడ్బందీ నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. సైబర్ నేరాలకు చెక్ పెట్టేలా నూతన టెక్నాలజీని తీసుకువచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పదేండ్లలో పోలీసు వ్యవస్థలో చేపట్టిన మార్పులు, శాంతి భద్రతల పరిరక్షణకు అమలుచేస్తున్న విధి విధానాలు, సాధించిన విజయాలు, పోలీసువ్యవస్థలో వివిధ విభాగాల పనితీరు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ వారు విడుదల చేసిన దేశంలోని అత్యుత్తమ 74 పోలీస్ స్టేషన్ల జాబితాలో మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఉండటం మందరికి గర్వకారణం అన్నారు. మీ చుట్టూ జరిగే అసాంఘిక కార్యక్రమాలు, సైబర్ నేరాలపట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో 100కి కాల్ చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు మద్ది యుగేందర్ రెడ్డి, సుమలత సత్యనారాయణ, కె. సుభాష్ నాయక్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సత్య ప్రసాద్, ఎస్ఐ. కృష్ణయ్య, నాయకులు బండారు రవీందర్, బుచ్చి యాదవ్, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా సురక్ష దినోత్సవ వేడుకలు

**మోతె - విశాలభారతి** :మోతె మండలం కేంద్రంలో ఆదివారం ఘనంగా సురక్ష దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన శతాబ్ది ఉత్సవాలు మూడవ రోజు పోలీస్ శాఖలో ఘనంగా చేశారని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి ఈ తెలంగాణ రాష్ట్రంలో ఉందని తెలియజేశారు. అభివృద్ధికి మారుపేరు తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, జిల్లా నాయకులు వేలూరి వెంకటేశ్వరరావు, రాఘవపురం సర్పంచ్ గుండాల గంగులు యాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గంగ యలమంచమ్మ జాతర ప్రారంభం

**మోతె - విశాలభారతి :** మోతె మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామ యాదవుల కులదైవమైన గంగ, యలమంచమ్మ అమ్మవార్ల ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించేందుకు మోతే మండలం రావిపహాడ్ గ్రామ యాదవ సంఘం పెద్దలు నిర్ణయించుకున్నారు. గత సంవత్సరం కమిటీలు ఏర్పాటు చేసుకొని ఐకమత్యంగా ఉండి కుల సంఘంలోని ప్రతి ఇంటికి విరాళాలు సేకరించి ఆలయ నిర్మాణం చేపట్టారు. ప్రతిష్ఠ కార్యక్రమం ఐదు రోజుల పాటు ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఆదివారంతో మొదలై శుక్రవారంతో వేడుకలు ముగియనున్నాయి. అమ్మవార్ల ఊరేగింపు, జల బిందెలు, బోనాలు, గంపల కార్యక్రమాలు పండితులతో జరగనున్నాయి. అందులో భాగంగానే గ్రామంలో మొదటి రోజైన ఆదివారం అమ్మవార్ల విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం డీజే పాటలు, డప్పు చప్పుళ్లు, బేరీల మోతలతో పుర వీధుల్లో తిరుగుతూ యాదవ కుల సంఘం పెద్దలు మహిళలు నృత్యాలు చేస్తూ ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామంలో ప్రజలందరూ అమ్మవార్లకు బిందెలతో నీళ్లారబోసి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని అమ్మవార్లకు పూజలు చేశారు.

**ఐకమత్యానికి ప్రతీక**

ఐకమత్యానికి ప్రత్యేకంగా ప్రజలు నిలిచారు. అమ్మవార్ల ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని పూనుకొని అందుకు అనుగుణంగా కమిటీలు ఏర్పాటు చేసుకొని ఆలయ నిర్మాణం చేపట్టారు. యాదవ కుల సంఘం పెద్దలు, యువతులు, మహిళలు, యువకులు గజ్జల లాగులు, కటార్లతో నృత్యం చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం అమ్మవార్లను ఆలయం వద్దకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల సంఘం పెద్దలు, ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదిగలను నిర్లక్ష్యం చేస్తున్న సీఎం కేసీఆర్.

**ముషీరాబాద్,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో మాదిగలను ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యం చేస్తున్నారని మాదిగ మేధావుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మండిపడ్డారు. మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వని పార్టీలను ఎన్నికల్లో ఓడిస్తామని హెచ్చరించారు. మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాదిగల రాజకీయ సామాజిక చైతన్య సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఆరేపల్లి రాజేంద్ర, డాక్టర్ చీమ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన మాదిగ జాతిని సీఎం కేసీఆర్ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కనీసం మంత్రివర్గంలో కూడా స్థానం లేదని, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వకుండా, వైస్ ఛాన్సలర్, చీఫ్ సెక్రటరీ తదితర పదవులకు అర్హత ఉన్న మాదిగలను నియమించకుండా అణచివేస్తున్నారని విమర్శించారు. మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, మాదిగ భవనానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. టిఎన్ సదాలక్ష్మి విగ్రహాన్ని ఏర్పాటు చేసి జయంతి, వర్ధంతిని అధికారికంగా జరిపించాలని కోరారు.

## మెళ్లచేరువులోని రజక సోదరుల మడేలయ గుడికి రఘు సహకారం

**హుజూర్ నగర్ - విశాలభారతి** : మేళ్లచెరువు మండల కేంద్రంలో రజక సోదరులు నిర్మించుకున్న మడేలయ గుడి మొదటి వార్షికోత్సవంకి ఓజో ఫౌండేషన్ హుజుర్నగర్ నియోజకవర్గం ఇంఛార్జి కుక్కల వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేళ్లచెరువు మండల కేంద్రంలో ఓజో ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంనికి ఐదు లక్షలతో రంగులు వేపించమని. బంగారమ్మ గుడి, బ్రహ్మము గారి గుడి దగ్గర అన్నదాన సత్రానికి సాయం చేయడం జరిగిందని పేర్కొన్నారు. మహా అన్నదాన కార్యక్రమలు గత రెండు సంవత్సరాల నుండి 3లక్షల మందికి అన్నదానం చేశామని అన్నారు . ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమలు పిలుట్ల రఘు చేయడం జరిగిందని అన్నారు. రఘున్న చెప్తే చేస్తాడు అంతే కానీ మాటిచ్చి తప్పే రకం కాదని పేర్కొన్నారు. అలాంటి రఘున్న ని రాబోయే రోజులలో ఒక్క అవకాశం ఇవ్వాలిని కోరారు. ఈ కార్యక్రమంలో కాకునూరి శివ రెడ్డి, శ్రీను, శెట్టి రాజ్ కుమార్, నరేందర్, ఇస్మాయిల్, అన్వర్, వెంకన్న, ఓజో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దేశానికే తలమానికంగా తెలంగాణ పోలీస్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్ చెరులో ఘనంగా సురక్షా దినోత్సవం
- ఇస్నాపూర్ లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్




**పటాన్ చెరు-విశాలభారతి** తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా ఏర్పడటానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీసు విభాగంలో తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమేనని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అయిన ఆదివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పోలీసు శాఖలో తెచ్చిన సంస్కరణలు విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందని అన్నారు. ప్రధానంగా పోలీసు శాఖపై ప్రజలకు మంచి అభిప్రాయాన్ని కలిగించేందుకు ప్రారంభించిన ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలు పోలీసులతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించేందుకు వీలు ఏర్పడిందని అన్నారు. ఆధునాతన టెక్నాలజీని వినియోగించుకుని తెలంగాణ పోలీస్ దేశంలోని ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే హాక్ఐ, లాస్ట్ రిపోర్టు, వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ వేదికల ద్వారా ఫిర్యాదు చేస్తూ.. పోలీసుల సేవలు పొందుతున్నారని తెలిపారు. మరో పక్క క్షేత్రస్థాయిలో ఉండే పెట్రోలింగ్ సిబ్బంది ఇంటివద్దకే వెళ్లి బాధితుల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కారం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మారుమూల గ్రామంలో నేరం జరిగితే రాష్ట్ర రాజధాని హైదరాబాద్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా తక్షణమే చర్యలు తీసుకునే వ్యవస్థ ఏర్పడిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని అన్నారు. సంస్థాగతపరంగా పోలీసు శాఖకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతో పాటు, వేలాది పోస్టులు భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన యువకులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి భీమ్ రెడ్డి, సీఐలు వేణు గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సురేందర్ రెడ్డి, వేణు కుమార్, వినాయక రెడ్డి, డిఐ లల్లు నాయక్, ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ రెడ్డి, ఇస్నాపూర్ గ్రామ సర్పంచ్ బాలమణి శ్రీశైలం, ఎంపీటీసీ అంజిరెడ్డి, పోలీసు సిబ్బంది, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మెరాజ్ ఖాన్, సందీప్, సునీల్ రెడ్డి, రామకృష్ణ, యువకులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**పటాన్ చెరు-విశాలభారతి** నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 7 లక్షల 24 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు, బస్తీ ప్రజల కోసం ఆధునిక సౌకర్యాలతో కూడిన బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో దళారీల వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారులకే పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల జెడ్పిటిసి కుమార్ గౌడ్, గుమ్మడిదల వయసు ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గుమ్మడిదల మండల అధ్యక్షుడు షేక్ హుస్సేన్, జిన్నారం మండల అధ్యక్షులు రాజేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపనకు.. రూ.1,00,000/ విరాళం అందజేసిన కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు-విశాలభారతి** గ్రామదేవతల విగ్రహ ప్రతిష్టాపనకు కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ లక్ష రూపాయల విరాళం అందజేశారు. గుమ్మడిదల మండలం వీరన్నగూడెం గ్రామంలో జరగబోయే దుర్గామాత, పోచమ్మ, బొడ్రాయి, లింగమయ్య ప్రతిష్ఠా మహోత్సవానికి ఆయన విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావు, ఎంపీటీసీ నాగేందర్ గౌడ్, ఉప సర్పంచ్ కుమార్, శంకర్, మహిపాల్ రెడ్డి, భిక్షపతి, రాజు, గిరి, అజమ్ తదితరులు పాల్గొన్నారు.

# సురక్ష కోసం..మేము సైతం

- పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- రక్తదానం చేసిన 'ఎన్ఎంఆర్' యువసేన సభ్యులు



**పటాన్ చెరు-విశాలభారతి** బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్ నేతృత్వంలోని 'ఎన్ఎంఆర్' ఎల్లప్పుడూ సేవలో ముందుంటుంది..తమ అభిమాన నేత నీలం మధు స్ఫూర్తితో యువసేన సభ్యులు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సురక్ష దినోత్సవ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు. పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని జై బాలజీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో తాము సైతం అంటూ పలువురు యువసేన సభ్యులు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. బీఆర్ఎస్ నేత నీలం మధును ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాల్లో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ఎల్లప్పుడూ ముందుంటారని వారు తెలిపారు.

## అ'పూర్వ' కలయిక..ఆత్మీయ పలకరింపు




**పటాన్ చెరు-విశాలభారతి** దాదాపు 27 సంవత్సరాల కిందట వారంతా కలిసి ఒకే పాఠశాలలు చదివారు. వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. ఆదివారం వారంతా కలిసి మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. 1995 1996 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న ఒకే చోట చేరిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా కొనసాగింది. దీంతో సమావేశ ప్రాంతం ఆనంద పరవశంతో నిండింది.సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఇస్నాపూర్, చిట్కుల్, పోచారం, పాషా మైలారం ఐదు గ్రామాలకు చెందిన వందమంది విద్యార్థులు కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ కుటుంబ సభ్యుల బాగోగులు తెలుసుకున్నారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అందరూ కలిసి గ్రూపు ఫోటోలు దిగి కొత్త జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




**హైదరాబాద్ - విశాలభారతి :** పర్యావరణ పరిరక్షణను ప్రజలు తమ వ్యక్తిగత బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందని, అప్పుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమౌతుందని కేంద్ర ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి అన్నారు. నెహ్రూ యువకేంద్ర, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం నేపథ్యంలో నెల్లూరు గాంధీబొమ్మ స్వతంత్ర పార్క్ నుంచి వి.ఆర్.సి. సెంటర్ వరకూ పర్యావరణ దినోత్సవ ర్యాలీని నాగసాయి సూరి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ఐక్యరాజ్య సమితి బృహత్ కార్యంగా పర్యావరణ దినోత్సవాన్ని ముందుకు తీసుకుపోతోందని,ఈ ఏడాది ప్రధానంగా ప్లాస్టిక్ వాడకం విషయంలో అవగాహన కల్పించే ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీ మోహన్ మాట్లాడుతూ ఈ దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్యక్రమాలు, ఆహార దుబారాను అరికట్టడం, ప్లాస్టిక్ బ్యాగుల నిషేధం, మొక్కలు నాటడం, వ్యర్థంగా పడేసిన వస్తువుల పునర్వినియోగం వంటి నిర్మాణాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లేబర్ కమిషనర్ రాచపాలెం రఘు, గౌతమ బుద్ధ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అరవ రాయప్ప, డా కొండూరు హరినారాయణ రెడ్డి, అనురాధ, యోగా మాస్టర్ రవీంద్ర, అందె శ్రీనివాసులు, పి.వి.రెడ్డి, లక్ష్మీ నారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏం చేశారని ప్రభుత్వం సురక్ష దినోత్సవం




**భద్రాద్రి కొత్తగూడెం - విశాలభారతి :** అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన హోంగార్డులను ఎందుకు రెగ్యులరేజ్ చేయడం లేదని ఉద్యోగ భద్రత ఆరోగ్య భీమా లాంటి సదుపాయాలు ఎందుకు కల్పించడకుండా విధి నిర్వహణలో మరణించిన పోలీస్ మరియు హోంగార్డు కుటుంబాసభ్యులకూ కారుణ్య నియామకాలు ఎందుకు ప్రాధాన్యం ఇవ్వకుండా ఏం చేశారని ప్రభుత్వం సురక్ష దినోత్సవం జరుతున్నరని బహుజన సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇర్ప రవికుమార్ దొర అన్నారు.సిరిసిల్ల జిల్లా నేరెళ్ల దళితులపై దాడులు ఎందుకు జరిగాయి? ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న దళితులను పోలీసులు చట్టవిరుద్ధంగా బంధించి చిత్రహింసలు పెట్టిన మాట వాస్తవం కాదా? ఇసుక అక్రమ రవాణాలో ముఖ్యమంత్రి కుమారుడు కేటీఆర్ కు వాటా లేదా? ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ లో దొంగతనం నేపంతో దళిత మహిళ మరియమ్మను పోలీసులు కొట్టి చంపింది నిజం కాదా అన్నారు. ప్రజలకు సురక్ష పాలన అందించాల్సిన పోలీసులకు బిఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ ఒత్తిళ్లు లేవా? ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఇదేనా? మీ బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఫ్రెండ్లీ పోలీస్' ప్రజలకేమో భక్షించే పోలీసా?. ఇదేనా బంగారు తెలంగాణ సురక్ష దినోత్సవం, ఫ్రెండ్లీ పోలీస్ అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం మీద మండిపడ్డారు..ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గాడిద దామోదర్. జిల్లా కార్యదర్శి ఇల్లందుల శేషవతారం. నియోజకవర్గ నాయకులు సాధన పల్లి శ్రీనివాస్ రావు. మరియు బీఎస్పీ నాయకులు గాడిద ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిలో ప్రమాదవశాత్తు మునిగి వ్యక్తి మృతి

**భద్రాచలం - విశాలభారతి :** రావులపాలెం కు చెందిన కొందరు కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలం శ్రీ సీతారామ దర్శనానికి వెళ్ళారు. అనంతరం స్నానాలు ఆచరించడానికి ఉదయం సుమారుగా 9 గంటల ప్రాంతంలో స్నానాలు ఆచరిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందాడు. భక్తులు స్థానాలు ఆచరిస్తున్న ప్రదేశంలో గజ ఈతగాళ్లు విధులు నిర్వహిస్తూ ఉండాలి.. వ్యక్తి నీట మునుగుతున్న సమయంలో గజ ఈతగాళ్లు విధుల్లో ఉండాలి రామాలయం కొచ్చిన భక్తులను కంటి కి రెప్పలాగా కాపాడాల్సిన పాలకమండలి పట్టీ పట్టనట్టు ఉండటం ఈ ప్రమాదాలకు దారి తీస్తోందని భక్తులు ఆవేదన చెందుతున్నారు. స్నానాల ఘట్టం దగ్గర గజీత గాళ్లు ఉండాలి వారి సమక్షంలో స్థానాల ఘట్టం భక్తులు ఆచరించాలి అలా జరగకపోవడం వలన ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని రామాలయానికి వచ్చిన భక్తులు వివరిస్తున్నారు ఇప్పటికైనా ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని భక్తులు తెలియజేస్తున్నారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని ప్రభుత్వానికి ఉత్సవాలు నిర్వహించే అర్హత లేదు

**అశ్వాపురం - విశాలభారతి :** ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని ప్రభుత్వానికి ఉత్సవాలు జరిపే నైతిక అర్హత ,హక్కు లేదని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు . భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అశ్వాపురం మండల కేంద్రంలో కోళ్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేసిందని నిరుద్యోగాన్ని పెంచిందని ఐదు లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందని కాంట్రాక్టు వ్యవస్థ ఉండదని చెప్పిన కేసీఆర్ క్రమబద్ధీకరణ చేయడంలో విఫలమయ్యాడని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడంలో కెసిఆర్ మోసం చేశాడని రైతులకు రుణమాఫీ చేయకుండా రైతాంగాన్ని మోసం చేశాడని పోడు భూములకు పట్టాలిస్తానని చెప్పి కాలయాపన చేస్తూ ప్రజల్ని మభ్యపెడుతూనే ఉన్నాడని అర్హులైనటువంటి వారందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాన్ని ఉదృతం చేయాలని అన్ని వర్గాల ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి, అశ్వాపురం మండల ఆర్గనైజర్ కంపాటి. జీవన్, ఆర్. సాంబిరెడ్డి, రాములు, తాటి.నరేష్, రాజు, భీమయ్య, రాజశేఖర్ రెడ్డి, బుచ్చిరాములు, కీర్తి, శైలజ తదితరులు పాల్గొన్నారు.



## రైలు ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి.

**కరకగూడెం - విశాలభారతి :** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. కరకగూడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ,కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని అన్నారు. ఒడిశాలోని బాలాసోర్ సమీపంలో శుక్రవారం రాత్రి బెంగళూరుహౌరా సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్, షాలిమార్‌చెన్నై సెంట్రల్ కోరమండల్ ఎక్స్ ప్రెస్, గూడ్స్ రైలు ప్రమాదం జరగడంతో దాదాపు 280 నుంచి 300 మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు 900 నుంచి 1000 మంది గాయపడ్డారన్నారు.రైళ్ల ప్రమాదాలను నియంత్రించేటటువంటి కవచ్ వ్యవస్థ ఎక్కడ అని ప్రశ్నించారు. ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదం అత్యంత భయానకమైనదని, ఇది అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు..రైలు ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ మరణించిన వారి కుటుంబాలకు తక్షణమే 50 లక్షల రూపాయలు అలాగే తీవ్రంగా గాయపడిన వారికి 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనాల అమలు చెయ్యాలి

**మణుగూరు - విశాలభారతి :** మణుగూరు మండలం మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాల అమలు కోసం సమ్మె నోటీస్ ఇచ్చిన నేపథ్యంలో స్పందించి కనీస వేతనాలు అమలు కోసం రాష్ట్ర వెజ్ బోర్డు సలహా మండలి చైర్మన్ తో చర్చించి వేతనాలు అమలు కోసం కృషి చేస్తానని, సమ్మెకు వెళ్లవలసిన అవసరం లేదని కాంట్రాక్ట్ కార్మికులకు భరోస కల్పించిన వెజ్ బోర్డు సలహా మండలి సభ్యులు సానికొమ్ము శంకర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఆదివారం మణుగూరు మండలంలో ఉన్న మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద కాండెడ్ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సానికొమ్ము శంకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జీవన విధానంలో మార్పు తేవడం కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి కనీస వేతనాల సలహా మండలి సభ్యుడిగా తనకు అవకాశం కల్పించినారని అందుకోసం తాను నిత్యం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచేత కోసమే రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి బోర్డు పనిచేస్తుందని ఆ మేరకు కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యలను రాతపూర్వకంగా తన దృష్టికి తీసుకురావచ్చు అని తెలిపారు.



మనిషి మరో మనిషికి సహకరించడం మానవత లక్షణం. అదేవిధంగా మనం పదిమందిలో ఉన్నప్పుడు మన వల్ల పదిమందికి ప్రయోజనం కలగాలి. పరస్పర సహకారంగా పరోపకారంగా మంచిగా మెలగటమే సేవా అంటారు. అందులో భాగంగా ప్రతిరోజు తార్నాక కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో తార్నాక ప్రధాన రోడ్లో వచ్చి పోయే ప్రజలు వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేస్తూ సేవా దృక్పథాన్ని చాటుకుంటున్నారు.

# పంథిని గ్రామ శివారులో రియల్ పాగా

- గ్రామాలకు విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ దందా
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ వెంచర్లు
- అధికారులతో కుమ్మక్కై నా వెంచర్ నిర్వాహకులు
- భవిష్యత్తులో వినియోగదారులకు తప్పని తిప్పలు
- వెంచర్ నిర్వాహకులకు ఓ మండల పంచాయతీ అధికారి సహకారం



**విశాలభారతి వరంగల్ బ్యూరో:** ఇన్నాళ్లు పట్టణాలకే పరిమితమైన రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో వేగంగా విస్తరిస్తోంది. మండల కేంద్రానికి ఐదు పది కిలోమీటర్ల పరిధిలో లో ఉన్న వ్యవసాయ భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి రియల్ మాఫియా పొలం ప్లాట్లుగా మార్చి ఎలాంటి అనుమతులు లేకుండా అమ్మకాలు జరుపుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. హనుమకొండ జిల్లా అయినవోలు మండలం పంథిని గ్రామ శివారు వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి ప్రక్కన (4)ఎకరాల పై చిలుకు వ్యవసాయ భూమిని ప్లాట్లుగా మార్చి గజాల చొప్పున అమ్మకాలు జరుపుతున్నారు. వరంగల్ జిల్లా కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరం, మామునూరు ఎయిర్పోర్టుకు 5 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ఇక్కడ ఉన్న భూములకు ధరలు అమాంతం పెరిగిపోయాయి. దీంతో రియల్ మాఫియా దారులు మామునూరు ఎయిర్పోర్ట్ చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూములను టార్గెట్ చేసుకొని వెంచర్లు ఏర్పాటు చేసి వినియోగదారులను మోసం చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా పంట పొలాలను ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు. రియల్ వ్యాపారం లో తెల్ల చొక్కా ఖద్దరు బట్టలు ధరించిన నాయకులు రాజకీయ పలుకుబడితో ఇలాంటి దందాకు తెరలేపుతున్నారు. కొనుగోలుదారులు భవిష్యత్తులో ఇంటి నిర్మాణం చేపట్టాలంటే వారు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇలాంటి అక్రమ వెంచర్లు లను పంచాయతీ అధికారులు రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**పంథిని గ్రామ శివారులో అక్రమ వెంచరు:**

హనుమకొండ జిల్లా అయినవోలు మండలం పంథిని గ్రామ శివారులో 4ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో వెంచర్ ను ఏర్పాటు చేశారు. వెంచర్ నిర్వాహకుడి కి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం పంచాయతీ కార్యదర్శి అండదండలతో పాటు కోంత మంది జిల్లా స్థాయి రాజకియ నాయకులు ఆశీస్సులు ఉన్నట్లు తెలుస్తోంది. నాలా కన్వెన్షన్ సరైన రోడ్డు నిర్మాణం విద్యుత్ సౌకర్యం లేకుండానే కొనుగోలు దారులకు ప్లాట్లుగా ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. ఈ తతంగమంతా ఎంపిఓ కనుసన్నల్లో జరుగుతుందని పలువురు భాగంగానే చెప్పుకుంటున్నారు. . పట్టా భూములు ఏర్పాటు చేయాలంటే వ్యవసాయ భూములుగా, పారిశ్రామిక ప్రాంతాలుగా ఉండకూడదు.

**ప్రభుత్వ నిబంధనల ప్రకారం:**

వ్యవసాయ భూములను వెంచర్లుగా ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం మొదట వాటిని నివాస స్థలాలు గా మార్చుకోవాలి.రుసుము చెల్లించి నాలా కన్వెన్షన్ తో పాటుగా పంచాయతీ కార్యాలయం నుండి లే అవుట్ అనుమతి పోందాలి. ఏర్పాటు చేసిన వెంచర్ లో 10శాతం భూమిని గ్రామ పంచాయతీ కి వదలేయాలి.అంతర్గత రోడ్ల వెడల్పు 33పీట్లు ఉండాలి.ఇవేమి లేకుండా నే వెంచర్ నిర్వహకుడు ప్లాట్లను విక్రయిస్తుండటం గమనార్హం..

**భవిష్యత్తులో వినియోగదారులకు తప్పని తిప్పలు:**

పేదలు తమ రక్తాన్ని చెమటగా మార్చి రెక్కలు ముక్కలు చేసుకొని సంపాదించిన డబ్బుతో భవిష్యత్తులో తమ పిల్లల అవసరాల కోసం లక్షల రూపాయలు వెచ్చించి ప్లాట్ లను కొనుగోలు చేస్తున్నారు. ఇదే అదునుగా భావించిన వెంచర్ నిర్వాహకులు అమాయక పేద ప్రజలకు ఎలాంటి అనుమతులు లేని ప్లాట్లను అమ్ముతూ మోసం చేస్తున్నారు. భవిష్యత్తులో తాము కొనుగోలు చేసిన స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టాలంటే వారు ముప్పుతిప్పలు పడాల్సిందే, ఇదంతా సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ నిర్లక్ష్యంతో ఉంటూ పేద ప్రజలను మోసం చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

# ఘనంగా పోలీసు సురక్ష దినోత్సవం





- తెలంగాణా లోనే ఫ్రెండ్లి పోలీస్
- మంత్రి జగదీష్ రెడ్డి

**సూర్యాపేట - విశాలభారతి :** యావత్ భారతదేశం లో ఫ్రెండ్లి పోలీస్ ఉన్నది ఒక్క తెలంగాణా లోనే నని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.షి టీమ్స్ తో మహిళలకు సంపూర్ణ రక్షణ కలిపిస్తున్న రాష్ట్రంగా తెలంగాణా ఘనతి కెక్కిందని ఆయన చెప్పారు. తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్దిఉత్సవాలు సూర్యాపేటలో ఘనంగా కొన సాగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం రోజున సూర్యాపేట పోలీస్ యంత్రాంగం నిర్వహించిన సురక్ష దినోత్సవానికి మంత్రి జగదీష్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సూర్యాపేట డియస్ పి నాగభూషణం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, శాసనసభ్యులు గాధరి కిశోర్ కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్ మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్ పి వైస్ చైర్మన్ వెంకట నారాయణ గౌడ్ ,కలెక్టర్ వెంకట్రావు, యస్ పి రాజేంద్ర ప్రసాద్ డి యస్ పి లు వెంకటేశ్వర రెడ్డి,రవి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కొత్త బస్ స్టాండ్ నుండి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వరకు యస్ పి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ యంత్రాంగం నిర్వహించిన ర్యాలీనీ మంత్రి జగదీష్ రెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ కక్షలు కార్పణ్యాలతో తల్లడిల్లిన పల్లెల్లో శాంతి కపోతాలు ఎగురు తున్నాయి అంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనత అని ఆయన కొనియాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలను తూచ తప్పకుండా పోలీస్ శాఖా అమలు పరుస్తున్నందునే తొమ్మిదేళ్లలో శాంతి భద్రతలకు ఎక్కడ విఘాతం కలగ లేదన్నారు.ఫ్రాక్షన్ విలేజీల్లోనూ ప్రశాంతత ఫరీడవిల్లుతున్నది అంటే ప్రజా క్షేమం మీద ముఖ్యమంత్రి కేసీఆర్ చూపుతున్న చొరవ మాత్రమే నన్నారు. ఆధునిక పరిజ్ఞానంతో శాంతి బద్రతలను పరిరక్షించేందుకే కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు అని అది ఇప్పుడు దేశానికే దిక్సూచి గా మారిందన్నారు.కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రంలో తొమ్మిదేళ్లుగా కట్టడిలో ఉన్నందునే పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చి 50 వేల పరిశ్రమలు నెలకొల్పారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనను పోలీస్ శాఖా అమలు పరుస్తునందునే తెలంగాణా పోలీస్ అద్భుత విజయాలు నమోదు చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు మరింత సేవ చెయ్యాలి



**చర్ల - విశాలభారతి :** మీకోసం మేమున్నాంసంస్థ నిర్వహిస్తున్న వారాంతపు అన్నదానం కార్యక్రమంలో భాగంగా, కీర్తిశేషులు శ్రీమతి రాసంశెట్టి కిరణ్మయి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల వితరణతో చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు ఏర్పాటు చేశారు. ఎండలు విపరీతంగా ఉండడంతో, సంతకు వచ్చిన ఆదివాసీలు ఎంతో ఆత్రంగా ఎదురు చూడడం చూస్తుంటే.. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలన్నట్లుగా ఉందని, గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఎంత చేసినా తక్కువేనని, ఈ మహా సంకల్పానికి చేయూత నిస్తున్న దాతలకు మరియు ముందుండి నడిపిస్తున్న సంస్థ సభ్యులకు చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాత రాసంశెట్టి శ్రీనివాసరావు, పరిటాల రమణ, దొడ్డి తాతారావు, రమణారావు, బెండబోయిన సత్యనారాయణ, దొడ్డి సూరిబాబు, వల్లెపు దుర్గా మల్లేష్, రంగు వెంకట్, సాయి, కంజిపాడు దేవా తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులాలను ఎస్టీ జాబితాలో తీర్మానించడం దారుణం



**చర్ల - విశాలభారతి :** బీసీ కులాలను ఎస్టీ జాబితాలో తీర్మానించడం దారుణమని ఆదివాసి సంక్షేమ పరిషత్ ASP చర్ల మండల అధ్యక్షులు మొడెం విజయరామ్ ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పొందు హేమ సుందర్ అన్నారు. ఆదివారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ MS.03ని పునరుద్ధరించుకొనుటకు జీవో నెంబర్ త్రిని చట్టం చేయాలని ఆదివాసి యువతీ ,యువకులు. మిలిటెంట్ ఉద్యమాలకు ఈనెల 20 నుండి శ్రీకారం సిద్ధం కావాలని అన్నారు.ఏజెన్సీలో ఎస్టీ రిజర్వేషన్ ని అడ్డంగా అనుభవిస్తున్న లంబాడాలను తరిమికొట్టే దిశగా ప్రతి ఒక్కరూ సైనికుల తయారు కావాలని పిలుపునిచ్చారు.అలాగే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలపై సవతి తల్లి ప్రేమ చూపుతూ కొత్తగా 11 బీసీ కులాలు లను ఎస్టీలలో కలుపుతూ అసెంబ్లీ లో తీర్మానించడం చాలా దారుణమని పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసి బతుకులతో చెలగాటమాడుతుందని అలాగే సీతారామ ప్రాజెక్టులను ప్యాకేజీలను గిరిజనేతరులకు ప్యాకేజీలను దొడ్డిదారిన పట్టాలు చేసి వాటిని రెవిన్యూఅధికారులు కొమ్ముకాస్తూ ప్యాకేజీలు పంచుకుంటున్నారని గుర్తు చేశారు. ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ AVSP రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నుప నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ ఏజెన్సీ లో పూర్వం నుండి వలసలు వచ్చి జీవనం సాగిస్తున్న ఆదివాసి చదువు నిమిత్తం కుల ధ్రువీకరణ సర్టిఫికెట్స్ ఆదాయ సర్టిఫికెట్స్ తక్షణమే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టులకు అధికారులకు కొమ్ముకాస్తుందని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేసినారు. ఖబర్దార్ కెసిఆర్ ఆదివాసీలకు అన్యాయం చేయాలని చూస్తే ఇక నీకు ఆటలు సాగవు రాబోవు ఎలక్షన్ లో మీ టిఆర్ఎస్ పార్టీని సిత్తు సిత్తుగా ఓడిస్తామని హెచ్చరిస్తున్నాం. ఆదివాసి యువతి యువకులు మేధావులు ఉద్యోగులు ఇకనైనా మేలుకోండి 20 తారీకు జరిగే కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ములుగు జిల్లా కన్వీనర్ పరిష్క సతీష్ వెంకటాపురం మండల నాయకులు కృష్ణ బాబు తురస సంటి చర్ల మండలం సీనియర్ నాయకులు తుర్రం వెంకటేశ్వర్లు, నూప రమేష్ పోయెమ్ శ్రీను శ్యామల రామకృష్ణ, తుర్రం రాజు సోడి జంపన్న దుమ్మగూడెం సీనియర్ నాయకులు సోంది మల్లు దొర కురసం రవి చర్ల మండలATA నాయకులు తోకల లక్ష్మీపతి మురళి గారు తదితరులు పాల్గొన్నారు.



# రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదించాలి

**దేవరుప్పల - విశాలభారతి :** దేవరుప్పల మండలం వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు రెండు నెలలు పూర్తయిన నేటివరకు నష్ట పరిహారం చెల్లించకపోవడం శోచనీయమని బిజెపి రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. దేవరుప్పల మండలకేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి అధ్యక్షతన బిజెపి కార్యాలయంలో జరిగిన బిజెపి మండలకార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిహారం కింద 25 వేలనుండి 50 వేల వరకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. వ్యవసాయ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి తొత్తులుగా మారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఫసల్ భీమా యోజన పథకం కింద భీమా చేయించకుండా రైతులను మోసం చేస్తున్నారని..మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అండతో వడ్లను కొనుగోలు చేయకుండా 10వేల రూపాయలు తరుగు కమిషన్ గా మిల్లర్ లు అనధికారికంగా వసూలు చేస్తున్నారని అవేదన వ్యక్తంచేశారు. సంబంధిత మిల్లర్ లపై చర్యలు తీసుకోవాలని. పాలకుర్తి నియోజకవర్గం మంత్రి దయాకర్ రావుకు నష్టపరిహారంపై అంచనా వేయించడంలో పూర్తిగా విఫలం చెందారని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న, సోషల్ & మీడియా కన్వీనర్ రామారావు,మండల ప్రధాన కార్యదర్శులు తిరుపతి,కాసాని సత్తన్న,బిజెవైఎం మండల అధ్యక్షుడు మడికొండ కరుణాకర్,పన్నీరు రాజువేల్పుల ఐలయ్య,సామల సదానందం,భాస్కర్,బండి రాజు,తదితరులు పాల్గొన్నారు.



## కడవెండి గ్రామంలో గంగాదేవి పండుగ ఉత్సవాలు

**దేవరుప్పల - విశాలభారతి :** దేవరుప్పల మండలం కడవెండి గ్రామంలో యాదవ కుల దైవం అయిన గంగదేవి పండుగ ఉత్సవాలు జరుపుతుండగా ఈ ఉత్సవాలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ ఎర్రబెల్లి.ఉషా దయాకర్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బసవ మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, గ్రామ సర్పంచ్ పోతిరెడ్డి బెత్తీనారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, ఉపసర్పంచ్ కాశబోయిన నగేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాశబోయిన మల్లేష్, మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి మజార్ పాష, పెద్ద గొల్ల సుడిగెల యాదయ్య, సారిగొల్ల తోటకూరి మల్లయ్య, గొల్ల కురుమ అధ్యక్షులు మారుసాని శ్రీను, గ్రామ వార్డు సభ్యులు, గంగాదేవి కమిటీ సభ్యులు, మరియు యాదవ కులస్తులు అందరూ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పోలీసులు దేశానికే రోల్ మోడల్

- ఫ్రెండ్లీ పోలీసింగ్ తో సత్ఫలితాలు
- తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శం




**భద్రాద్రి కొత్తగూడెం - విశాలభారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవ వేడుకలలో పెట్రోలింగ్ కార్లు, బ్లూ కోర్స్ వాహనాలు, మరియు అగ్నిమాపక వాహనాలతో భారీ ర్యాలీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై లక్ష్మీదేవి పల్లి సెంట్రల్ పార్క్ వద్ద జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ జిల్లా ఎస్పీ వినీత్ తో కలిపి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు, లక్ష్మీదేవి పల్లి సెంట్రల్ పార్క్ వద్ద నుంచి ప్రారంభమైన కార్యక్రమం పాల్వంచ దమ్మపేట సెంటర్, జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఇల్లెందు క్రాస్ రోడ్, గణేష్ టెంపుల్, రైల్వే స్టేషన్ ,సింగరేణి హెడ్ ఆఫీస్ తదితర ప్రాంతాలలో హెడ్ కోటర్ రామచంద్రాపురం వద్ద కార్యక్రమం ముగిసింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని ఆయన అన్నారు, పోలీసు ఉద్యోగుల సంక్షేమం కోసం ఉద్యోగుల అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పనిచేస్తున్నదని గౌరవ సీఎం కేసీఆర్ పోలీస్ వ్యవస్థని సమర్ధవంతమైన ప్రజలకు మార్చి ప్రజలకి సౌకర్యమైన పరిపాలన చేయుటలో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.ప్రజల సౌకర్యార్థం సీఎం కేసీఆర్ ఖర్చుకు వెనకాడకుండా నూతన భవనాలను మంజూరు చేస్తున్నారని సీఎం కేసీఆర్ దేశాన్ని నిర్దేశంలో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖను నడుం బిగించిందని పేర్కొన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడం ద్వారా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ పోలీసులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర్లు , జిల్లా జడ్పీ చైర్ పర్సన్ శ్రీ కోరం కనకయ్య , మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కాపు సీతామహాలక్ష్మి , పోలీస్ జిల్లా ఉన్నతాధికారులు, పలు శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి



**పాలకుర్తి - విశాలభారతి :** రేషన్ డీలర్లు సమ్మె బాట పట్టిన నేపథ్యంలో తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2018 ఎన్నికల నేపథ్యంలో సీఎం కేసీఆర్ 20 ఏళ్ల సీనియార్టీ ఉన్న రేషన్ డీలర్లకు వేతనం చెల్లిస్తామని సిద్దిపేటలో ప్రకటించారని, ఇప్పటివరకు ఆ వాగ్దానాన్ని అమలు చేయలేదని అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం రూ. 70 కమీషన్ ఇస్తే అందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 కోత పెట్టి రూ. 50 మాత్రమే ఇచ్చేవారని తెలిపారు. 2022 లో కేంద్ర ప్రభుత్వం మరో రూ. 20 కమీషన్ పెంచిందని, మొత్తం రూ. 90 ఇవ్వాల్సి ఉండగా.. రూ. 70 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. డీలర్లకు ఇచ్చే కమీషన్ లో కోత పెట్టి రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు మిగిల్చుకుందని, వారి సేవలను గుర్తించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వంతో గతంలో పలుమార్లు ప్రభుత్వ ప్రతినిధులతో డీలర్ల సంఘం నేతలు చర్చలు జరిపినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. 5 నుండి ప్రారంభించే ఆన్ లైన్ సైట్ సమ్మె నేపథ్యంలో ఒకటో తేదీ నుంచే ప్రభుత్వం సైట్ ఓపెన్ చేసిందని, మండల్ లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) నుంచి డీలర్లు స్టాక్ తీసుకెళ్లలేదని అన్నారు. రెక్కాడితే కాని డొక్కానిండని కష్టజీవులు ఉన్నారని, సమ్మె కారణంగా నిరుపేదలు తిండికి అలమటించే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. కరోనా సమయంలో రేషన్ డీలర్లు తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించారని, రాష్ట్రవ్యాప్తంగా 25 మంది రేషన్ డీలర్లు చనిపోయినప్పటికీ కనీసం ఆ కుటుంబాలను ప్రభుత్వ పెద్దలు పరామర్శ చేయలేదని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోలేదని తెలిపారు.

# మహిళలు రాజకీయంగా ఎదగాలి



**మణుగూరు - విశాల భారతి :** మహిళలు రాజకీయంగా ఎదగాలని అప్పుడే మహిళలకు రావాల్సిన హక్కులు దక్కుతాయని మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిర్రా సరస్వతి అన్నారు. ఆదివారం మణుగూరు పట్టణంలోని గాంధీనగర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు.మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముక్కెర కోటేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిర్రా సరస్వతి మాట్లాడుతూ ఈ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావిస్తూ మహిళలల కోసం ప్రధాని నరేంద్ర మోడీ భేటీ బచావో భేటీ పడావో. సుకన్య యోజన పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. కట్టెల పొయ్యితో బాధపడుతున్న మహిళలను గుర్తించి వారికి ఉచిత గ్యాస్ లు అందించారని పేర్కొన్నారు. మహిళలందరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్విని చేసుకోవాలని రాబోవు ఎన్నికలలో మహిళల శక్తిని చాటి భారతీయ జనతా పార్టీకి అండద నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం కన్వీనర్ పున్నం బిక్షపతి, మణుగూరు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు. మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్రోజు నాగమణి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు సిరివేరి రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# గౌలిదొడ్డిలో అక్రమ నిర్మాణాల జాతర

- అక్రమ నిర్మాణాలలో అధికార పార్టీ నాయకులు అండదండలు..
- టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోరా...?
- మున్సిపాలిటీల్లో అక్రమ, అనధికారిక, అదనపు అంతస్తుల నిర్మాణాలు జోరందుకున్నాయి.



**విశాలభారతి - గండిపేట్ :** నార్సింగి మున్సిపల్ పరిధిలోని గౌలిదొడ్డి వివేకానంద నగర్ లో 60 గజాలలో 6,7బహుళ అంతస్తులు వెలుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోరని స్థానికులు విమర్శిస్తున్నారు. ఎవరూ సరైన నిబంధనలు పాటించడం లేదు.. కొందరు అక్రమార్కులు అధికారుల చేతులు తడుపుతూ.. అధికార పార్టీ నాయకుల అండతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. నగరంలో మూడంతస్తులకు పైన నిర్మాణాలు చేపట్టాలంటే ఆ భవనం చుట్టూ ఫైర్ ఇంజిన్ తిరిగేంతా స్థలం, ఇంకుడు గుంతలు, సెల్లార్, భవిష్యత్ రోడ్డు విస్తరణ అనుకూలంగా ఉండాలి. కానీ ఇవేమి పాటించకుండానే ఇష్టం వచ్చినట్లుగా నిర్మాణాలు చేపడుతున్నారు. అయితే ఈ నిర్మాణాల్లో రాజకీయ జోక్యం ఎక్కువ అవడంతో అడ్డూఅదుపు లేకుండా పోతున్నది.

**అధికారుల కనుసన్నల్లోనే...?**

నిర్మాణాలకు నిబంధనల ప్రకారం సెట్ బ్యాక్ ఉండాలి. కాంపౌండ్ కూడా కొంత స్థలం వదలాలి కానీ.. అలాంటిదేమీ లేకుండా పలు చోట్ల నిర్మాణాలు చేపడుతున్నారు. వెనకా ముందు ఏవైనా స్థలాలు ఉంటే ఆక్రమించుకుంటున్నారు. ఈ అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అండతోనే అక్రమ నిర్మాణాలు పుట్టుకొస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి.భారీగా ముడుపులా...? అధికారులకు భారీగా ముడుపులు అందుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇలాంటి భవంతులు, అక్రమ కట్టడాల నిర్మాణంలో టౌన్ ప్లానింగ్ అధికారులు భారీగా ముడుపులు తీసుకుని అనమతులు మంజూరు చేస్తున్నరా...? అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులకు కూడా ఇలాంటి దందాల్లో వేలు పెట్టి కోట్లు సంపాదిస్తున్నారు. నిర్మాణదారుల నుంచి భారీగా డబ్బులు తీసుకుంటూ దగ్గరుండి పనులకు ఎవరూ అడ్డురాకుండా చూస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. అందువల్లే అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా అధికారులు ఎవరూ స్పందించం లేదని తెలుస్తున్నది. ఒకవేళ స్పందించినా తూతూమంత్రంగా నోటీసులు పంపుతున్నారు. తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటున్నారు.

# న్యూయార్క్, తెలంగాణ పోలీస్ అడ్మినిస్ట్రేషన్ ఒకేలా ఉంది.



**జనగామ - విశాలాభారతి :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సురక్ష దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ పెట్రో వాహనాలు, బ్లుకోల్ట్స్, అగ్నిమాపక , షీ టీం, భరోసా, ట్రాఫిక్ విభాగాలకు సంబంధించిన ప్రచార వాహనాలతో ఏర్పాటు చేసిన భారీ ర్యాలీని ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం హాలులో జరిగిన సభలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.దేశంలో మన రాష్ట్రంలో మాత్రమే ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో హోమ్ గార్డ్ ల జీతాలను పెంచిన ఘనత సీఎం కేసీఆర్ దే అని అన్నారు.ఒకప్పుడు పోలీసు డిపార్మెంట్ లో రక్షణ లేదు.. చాలా ంది పోలీసులు నకల్స్ చేతిలో చనిపోయారుకానీ నేడు సీఎం పాలనలో ఆధునిక టెక్నాలజీ, సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటుదేశంలోనే మొట్టమొదటి పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సీఎం కెసిఆర్ హైదరాబాద్ లో నిర్మించారని తెలిపారు.ఒకప్పుడు పోలీసులకు జీపులు లేకుండె కానీ నేడు కేసీఆర్ పాలనలో పోలీసులకు హై ఎండ్ వాహనాలు ఇచ్చారు.గతంలో పోలీస్ ఆఫీసర్లకు గౌరవం లేకుండే తెలంగాణ రాష్ట్రం వచ్చాక పోలీసుల గౌరవం పెరిగింది. న్యూయార్క్ లో ఎలా ఉందో తెలంగాణలో కూడా పోలీస్ అడ్మినిస్ట్రేషన్ అలా ఉందని కొనియాడారు. తెలంగాణ వచ్చాక ప్రమోషన్లు కూడా పెరినాయి. పోలీసులు కూడా క్రమ శిక్షణతో విధులు నిర్వహిస్తున్నారని మన పోలీస్ వ్యవస్థ విధానాలను చూసి మిగితా రాష్ట్రాలు అవలంభిస్తున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో పోలీసులను గుర్తించడం, గౌరవించుకోవడం మన అందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జిల్లా కలెక్టర్ శివలింగయ్య, డీసీపీ సీతారాం, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, పోలీసులు, పలువురు ప్రజలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# సాఫ్ట్ బాల్ క్రీడాకారులకు సన్మానం

**పాలకుర్తి - విశాల భారతి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరు జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన సాఫ్ట్ బాల్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ ఫోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ జాతీయ స్థాయికి ఇటీవలే ఎంపికైన ముగ్గురు క్రీడాకారులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ కోచ్ ప్రవేట్ పి ఈ టి బాలబోయిన సందీప్ గ్రామ సర్పంచ్ పుస్కూరి పార్వతీ రాజేశ్వర్ రావు ఎంపీటీసీ పుస్కూరి కళింగ రావు ఉప సర్పంచ్ ఆకారపు ఉపేందర్ ఎస్ఎంసి ఛైర్మన్ మహమ్మద్ అబ్బాస్ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ నాసర్ బిఆర్ఎస్ మండల పార్టీ సంయుక్త కార్యదర్శి దొంతమల్ల గణేష్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బాలబోయిన నరేష్ గ్రామ నాయకులు జంపాల అంజయ్య పిట్టల శ్రీనివాస్ జోదు యాకన్న జోదు సంతోష్ మొగులగాని నరేష్ బెల్లంకొండ సాయి తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ క్షేత్రంలో.. మంత్రి జగదీశ్ రెడ్డి

ప్రకృతి వైపరీత్యాల నుండి వ్యవసాయాన్ని పరిరక్షించేందుకు పంట సాగును ముందస్తుగా చేపట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని నాగారం వ్యవసాయ క్షేత్రంలో విత్తనాలు వెదజల్లే పద్దతిలో వ్యవసాయ పనులను ప్రారంభించారు. తన తండ్రి చంద్రా రెడ్డి, కుమారుడు వేమన్ రెడ్డి లతో విత్తనాలు చల్లారు.

# పర్యావరణంలో నెంబర్ 1గా తెలంగాణ.. సీఎస్ఈ నివేదిక



తెలంగాణ రాష్ట్రం మరోసారి దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి కేటీఆర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్న వేళ మరో అరుదైన ఘనతను దక్కించుకుందని వెల్లడించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ సంస్థ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ విడుదల చేసిన నివేదికలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. 7,213 పాయింట్లతో తెలంగాణ మొదటి స్థానాన్ని దక్కించుకుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అడవుల పెంపకం, మునిసిపల్ వేస్ట్ మేనేజ్మెంట్ వంటి అనేక పర్యావరణహిత కార్యక్రమాలను పరిగణలోకి తీసుకున్న సంస్థ, రాష్ట్రానికి అగ్రస్థానాన్ని కట్టబెట్టింది. జాతీయ స్థాయిలో తెలంగాణకు గొప్ప గుర్తింపు లభించడం పట్ల మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి ఆదివారం ఓ ప్రకటనను విడుదల చేశారు. తెలంగాణ పచ్చదనంతో విరాజిల్లుతుందని, అందుకు కారణం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన హరిత హారంతో పాటు అనేక కార్యక్రమాలు అన్నారు. హరితహారాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి కేటీఆర్ అభినందనలు తెలిపారు.

**273 కోట్ల మొక్కలు.. 33 శాతానికి విస్తీర్ణం**

రాష్ట్రంలో పచ్చదనాన్ని 22 శాతం నుంచి 33 శాతానికి పెంచడమే లక్ష్యంగా హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. ప్రపంచంలోనే రెండోవ అతిపెద్ద మానవ ప్రయత్నంగా ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. దాదాపు 273 కోట్ల మొక్కలను గత తొమ్మిదేళ్ల కాలంలో నాటామన్నారు. 201516 ఏడాదిలో అటవీ విస్తీర్ణం 19,854 చదరపు కిలోమీటర్లు ఉండగా 2023 నాటికి అది 26,969 చదరపు కిలో మీటర్లకు పెరిగిందన్నారు. దేశంలోనే అత్యధికంగా 24.06 శాతం అడవులను కలిగి ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని చెప్పారు. హరితహారంతో 7.7 శాతం పచ్చదనం పెరిగిందని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదక పేర్కొన్న విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు.

**గ్రామాల నుంచే మొదలు**

హరిత బడ్జెట్‌ను తీసుకు వచ్చిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. ప్రతి గ్రామంలో నర్సరీలను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 15,000 నర్సరీలు, 19,400 పైగా పల్లె ప్రకృతి వనాలు, 2725 బృహత్ పల్లె ప్రకృతి వనాలను నెలకొల్పామని చెప్పారు. పట్టణాల్లో 700 కోట్ల రూపాయలతో 180 అర్బన్ ఫారెస్ట్ పార్కులను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం చేపట్టిన హరిత హారం కార్యక్రమం ఫలించిందనడానికి హైదరాబాద్ నగరానికి వరల్డ్ ట్రీ సిటీగా రెండుసార్లు గుర్తింపు లభించడమే నిదర్శనమన్నారు. హైదరాబాద్ నగరంలో వేస్ట్ టూ ఎనర్జీ రంగంలో 24 మెగా వాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ దేశంలోనే రెండో స్థానంలో నిలిచిందన్నారు. భవిష్యత్తు తరాలకు పర్యావరణహిత రాష్ట్రాన్ని అందించాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

# నిర్మల్ లో ఘనంగా సురక్ష దినోత్సవం



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోలీసు సురక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ మినిస్ట్రీడియంలో పోలీస్ పెట్రో వాహనాలు బ్లూ కోర్స్ షీ టీం ట్రాఫిక్ విభాగాలకు సంబంధించిన ప్రచార వాహనాలతో ర్యాలీని ఏర్పాటు చేశారు .ఈ ర్యాలీని రాష్ట్రమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు .ఎన్టీఆర్ స్టేడియం నుండి బస్టాండ్ మజీద్ బుధవార్ పేట్ గాంధీ చౌక్ గుల్జార్ మసీద్ జయశంకర్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి, నిర్మల్ డిఎస్పి జీవన్ రెడ్డి ,ఎస్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్, సిఐలు ట్రాఫిక్ ఎస్ఐలు దేవేందర్ రాజశేఖర్ ఎంటిఓ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై పరోక్షంగా విమర్శలు చేసిన.. బండ్ల గణేశ్

టిడిపి అధినేత చంద్రబాబు ఢిల్లీలో అమిత్ షా.. జేపీ నడ్డాలతో సమావేశమయ్యారు. గంటకుపైగా చర్చలు జరపడంతో టీడీపీ, బీజేపీ మధ్య పొత్తు కుదురబోతోందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ పొత్తును పలువురు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గతంలో తిట్టిన బీజేపీతో బాబు మళ్లీ కలిసి, ఆ పార్టీతో టీడీపీ పొత్తు పెట్టుకుంటే ఆత్మహత్యే అవుతుందని ఓ వ్యక్తి ట్వీట్ చేశారు. దీన్ని రీట్వీట్ చేసిన గణేశ్ .. బాబు పేరు చెప్పకుండా విమర్శలు చేశారు. కర్మ కాకపోతే ఇంకేంటి. ఆయన సీపీఎం అంటే సీపీఎం అనాలి. ఆయన బీజేపీ అంటే బీజేపీ అనాలి కాంగ్రెస్ అంటే కాంగ్రెస్ అనాలి. జనసేన అంటే జనసేన అనాలి. ఆయన కన్వీనెంట్ గా ఏ పేరు చెప్తే దాన్ని అందరూ ఫాలో అవ్వాలి. అంతేగాని ఎవరికి ఆత్మాభిమానం,

# చెరువుల పండుగపై స్పెషల్ ఫోకస్ .. ఇరిగేషన్‌శాఖకు బాధ్యతలు

ఆరుదశాబ్దాల నీటి గొసను దశాబ్దకాలంలో తీర్చి తెలంగాణ బీడుభూములను సాగుక్షేత్రాలుగా మార్చిన తెలంగాణ ప్రభుత్వం చెరువుల పండుగకు సర్వం సిద్ధం చేస్తుంది. నాడుపడావు పడ్డ భూములు నేడు మిషన్ కాకతీయతో సస్యశ్యామలమయ్యాయి. 46వేల 571 చెరువులు దశలవారిగా పునరుద్ధరించడంతో నాటి కాకతీయుల చెరువులు నేడు సముద్రాలను తలపిస్తూ 25లక్షల 92వేల 437 ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటుగా భూగర్భజలాలు వృద్ధి చెందడంతో 680 టీఎంసీల నీటినిల్వలు భూముల్లో నిక్షిప్తమయ్యాయి. ఫలితంగా వేసవిలోను సుమారు ఐదు వందల చెరువులు మత్తడి దూకుతూ తెలంగాణ నీటి గోసను తీర్తుతున్నాయి. పచ్చబడ్డపల్లెసీమలు చెరువుల పండుగకోసం ముస్తాబు అవుతున్నాయి. జనవాసం, జలాశయం, ఆలయం సిద్ధాంతంతో కాకతీయులు తెలంగాణ గడ్డపై లక్షాపైచిలుకు చెరువులను నిర్మించి సముద్రాలను తలపించే జలవనులను తెలంగాణకు సొంతం చేశారు. కాకతీయ గణపతిదేవుని కాలంలో చెరువుల దగ్గర జాతరలు చేసినట్లు చరిత్ర లభ్యమవుతుంది. జనవాసాలు జలాశయం దగ్గర నిర్మించిన ఆలయం దగ్గర జాతర జరుపుకునే సంప్రదాయాన్ని కాకతీయులు నెలకొల్పారు. ఈ ఆచారాన్ని తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పునరుద్ధరిస్తూ జూన్ 8న చెరువుల పండుగ ప్రకటించింది.కాకతీయులు నిర్మించిన సుమారు లక్షాయాభైవేల చెరువుల్లో ప్రస్తుతం 43వేల 870చెరువులు మిగిలాయి. ఈ చెరువుల్లో కాకతీయులతో పాటుగా చాళుక్యులు, కుతుబ్ షాహీలు నిర్మించిన చెరువులు ఉన్నయి. అలాగే కీసరలో శాతవాహనుల నాటి జలాశయాలు, హస్మత్ పేటలో మెగాలిథ్స్ కాలం నాటి చెరువులు ఉన్నాయి. పారిశ్రామిక ప్రాంతాల్లో ఆంగ్లేయులు తవ్వించిన చెరువులు ఉన్నాయి. అయితే దాదాపుగా రాష్ట్రంలోని 12వేల 769 గ్రామపంచాయితీల్లో ప్రాచీనచెరువులు ఉన్నాయి. ప్రతిచెరువుకట్టలపై నాటి కాకతీయులు, లేదా చాళుక్యులు, ఆసఫ్ జాహీలు నిర్మించిన కట్టమైసమ్మ ఆలయాలు ఉన్నాయి. కాకతీయులు ప్రవేశవేశపెట్టిన సంప్రదాయాన్ని కులీ కుతుబ్ షాహీలు పాటించిన ఆధారాలు ఉన్నాయి. ఉదాహారణకు ఇబ్రహీం కులీకుతుబ్ షాహీ నిర్మించిన హైదరాబాద్ ట్యాంక్ బండ్ కింద కట్టమైసమ్మ దేవాలయం ఉంది. తెలంగాణ ప్రగతికి నిదర్శనంగా 43వేల 870 చెరువుల్లో మిషన్ కాకతీయ కింద 46వేల 571 చెరువులను దశలవారిగా పునరుద్ధరించడంతో ప్రస్తుతం 500 చెరువులు మత్తడి దూకుతున్నాయి. ఈ చెరువుల్లో 75 నుంచి 100 శాతం నిండుగా ఉన్న చెరువులు 8వేలు, 50నుంచి 75 శాతంవరకు నిండుగా ఉన్న చెరువులు 10వేలు మిగతా చెరుల్లో 50 శాతం నీళ్లు నిల్వఉండి సాగుభూములను సస్యశ్యామలం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏడవతేదీన సాగునీటి దినోత్సవం, ఎనిమిదవ తేదీన చెరువుల పండుగను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేథ్యంలో చెరువుల పండుగ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామపంచాయితీల వారిగా ఉత్సవాలు నిర్వహించేందుకు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గాల వారిగా శాసనసభ్యులు, జిల్లామంత్రులు చెరువుల పండుగలో భాగస్వాములు కానున్నారు. ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామీణ ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ సాంస్కృతిక శాఖ ఈ మేరకు సాంస్కృతిక కార్యక్రమాలను రూపొందిస్తోంది. అలాగే చెరువులు జలాశయాలను సాగునీటిపారుదలశాఖ విద్యుత్ అలంకరణలు చేసింది.



## కేసీఆర్ అర్బన్ పార్కులో చిరుత.. వీడియో పోస్ట్ చేసిన ఎంపీ సంతోష్ కుమార్

హరితహారంతో గ్రీనరీ పెరగడంతో ఈ అద్భుతదృశ్యం కనిపించిందని ఓ వీడియోని ట్విట్టర్ లో పోస్ట్ చేశారు ఎంపీ సంతోష్ కుమార్. సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారం అద్భుత ఫలితాలను ఇస్తుందని సంతోష్ కుమార్ వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా అప్పనపల్లిలోని కేసీఆర్ అర్బన్ పార్కు గోల్ బంగ్లా వాచ్ టవర్ దగ్గర చిరుత పులి కనిపించగా, ఆ వీడియోను ఎంపీ తన ట్విట్టర్‌లో పోస్టు చేశారు. . తెలంగాణ అంతటా పచ్చదనం పెంచాలనే సీఎం కేసీఆర్ సంకల్పానికి వందనాలు అంటూ సంతోష్ కుమార్ ట్వీట్ లో తెలిపారు.

# మార్కెట్లోకి నకిలీ విత్తనాలు.. టాస్క్‌ఫోర్స్ నిఘా



ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాకముందే నకిలీ విత్తనాలు మార్కెట్లో ముందస్తుగా ముంచెత్తుతున్నాయి. కల్తీలూ, నకిలీలు, బ్లాక్ మార్కెటింగ్ ను కట్టడి చేసేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీలు చేస్తున్న దాడుల్లో నకిలీలు బయటపడుతున్నాయి. నెల్లూరు, కర్నూలు, పల్నాడు జిల్లాల్లో విచ్చలవిడిగా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్టు సమాచారం అందటంతో అధికారులు దాడులు చేస్తున్నారు. ఇటీవల పల్నాడు జిల్లా పిడుగురాళ్ళలోని నకిలీ విత్తనాలను గుర్తించి వాటిని విక్రయిస్తున్న దుకాణాలను సీజ్ చేశారు. ఈ దాడుల్లో 911 కిలోల పత్తి, మిరప నకిలీ విత్తనాలను గుర్తించి కేసులు నమోదు చేశారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న దుకాణాలకు స్టాప్ సేల్ నోటీసులు కూడా ఇచ్చారు. గుంటూరు, బాపట్ల జిల్లాల్లోనూ నకిలీ విత్తనాలపై అధికారులు నిఘా ఉంచారు.నెల్లూరు, కర్నూలు జిల్లాల్లో ఇప్పటికే నకిలీ విత్తనాలు వినియోగించి రైతులు నష్టపోయినట్టు గుర్తించారు. ఈ మేరకు టాస్క్ ఫోర్స్ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. ఖరీఫ్ సీజన్ లో నకిలీలు, బ్లాక్ మార్కెట్ నియంత్రించటమే లక్ష్యంగా వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులతో రాష్ట్ర వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ కమిటీలు మార్కెట్లో కృత్రిమ కొరత సృష్టించటం ద్వారా అధిక ధరలకు విక్రయించే మార్కెట్ మోసాలపైనా కమిటీలు దృష్టి సారించనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా సబ్సిడీకి విత్తనాలు పంపిణీ చేస్తోంది.

ప్రభుత్వం అందించే సబ్సిడీ విత్తనాలు సరిపోక రైతులు బహిరంగ మార్కెట్ పై ఆధారపడతారు. దీన్ని ఆధారంగా చేసుకుని డిమాండ్ ఉన్న విత్తనాల అధిక ధరలకు విక్రయించటంతో పాటు నకిలీలను కూడా కొందరు దుకాణదారులు ప్రోత్సహిస్తుండటతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులతో కూడిన టాస్క్ ఫోర్స్ కమిటీలు విస్తృతంగా తనిఖీలు చేపట్టి చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దిశా నిర్దేశం చేసింది.

**షేడ్ నెట్స్ పై నిఘా**

నకిలీ విత్తనాలతో పాటు నకిలీ నారు కట్టడిపై టాస్క్ ఫోర్స్ కమిటీలు దృష్టి సారించాయి. మార్కెట్లో కొనుగోలు చేసిన విత్తనాలను అనేక మంది నారు కోసం షేడ్ నెట్స్ కు ఇస్తుంటారు. ఇపుడు నర్సరీలతో పాటు షేడ్ నెట్స్ కూడా ప్రభుత్వం నర్సరీ యాక్టు పరిధిలోకి తీసుకొచ్చింది. ఈ మేరకు షెడ్ నెట్స్ కూడా సీడ్ రిజిస్టర్లను నిర్వహించాల్సి ఉంటుంది. లాట్ నెంబర్లతో సహా నారుకు ఉపయోగించిన విత్తనం కంపెనీ వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. దీంతో షేడ్ నెట్స్ వద్ద నకిలీలకు అవకాశమే లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టినట్టు అధికారులు చెబుతున్నారు. నారు తయారీకి నాణ్యమైన విత్తనాలు వినియోగించలేదని తనిఖీల్లో తేలితే ఆయా షేడ్ నెట్స్ లైసెన్సులను కూడా రద్దు చేసే అవకాశముంది.

**మిర్చి విత్తనాలపై ఫోకస్**

నకిలీ, నాసిరకం విత్తనాల బెడద అన్ని పంటల కన్నా మిరప సాగుపై ఎక్కువ ప్రభావం చూపిస్తోంది. ప్రతి సాగు విస్తీర్ణం పెరగుతుండటం వల్ల డిమాండ్ అధికం కావటంతో ఇదే అదనుగా మార్కెట్ మోసాలు పెరిగిపోతుతున్నాయి.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
హైదరాబాద్
సోమవారం
05 జూన్ 2023
CINEMA

# టీవీల్లోకి వచ్చేస్తున్న 'వినరో భాగ్యము విష్ణుకథ'..!



టాలీవుడ్ యంగ్ నటుడు కిరణ్ అబ్బవరం హీరోగా ప్రస్తుతం పలు సినిమాలతో దూసుకుపోతున్నాడు. హిట్ ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా ఏడాదికి రెండు మూడు సినిమాలు తీసుకుంటూ అదరగొడుతున్నాడు. ఇకపోతే ఇటీవల డైరెక్టర్ మురళి కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ 'వినరో భాగ్యము విష్ణుకథ'. ఈ చిత్రం థియేటర్లలో విడుదల అయ్యి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ చిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. ఈ మూవీ శాటిలైట్ హక్కులను ప్రముఖ టీవి ఛానల్ స్టార్ మా మంచి ధరకు సొంతం చేసుకుంది. దీంతో త్వరలో స్టార్ మా లో ఈ చిత్రం ప్రసారం కానుంది. కాశ్మీర పరదేశి హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో మురళి శర్మ కీలక పాత్రలో నటించారు. జీఏ2 పిక్చర్స్ పతాకంపై బన్నీ వాసు నిర్మించిన ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతం అందించారు.




# 'ఆదిపురుష్' నుంచి సెకండ్ ట్రైలర్..!

ప్రభాస్ రాముడి పాత్రలో, కృతి సనన్ సీత పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ భారీ బడ్జెట్ మూవీ 'ఆదిపురుష్'. ఓం రౌత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో సైఫ్ అలీఖాన్ రావణుడి పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీ గురించి ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రామాయణం కథ ఆధారంగా రూపొందుతోన్న ఈ చిత్రం జూన్ 16న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది . ఈ నేపథ్యంలో ఈ మూవీ నుంచి ఇప్పటికే రిలీజైన పోస్టర్స్, సాంగ్స్, టీజర్స్, ట్రైలర్ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచేశాయి. ఇక ఇప్పుడు మరో కొత్త వార్త చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాకి సంబంధించిన మరో ట్రైలర్‌ను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. జూన్ 6న తిరుపతిలో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగనుంది. ఆ రోజున ఈ సినిమా 2వ ట్రైలర్ విడుదల కానుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ కొత్త ట్రైలర్‌ను నటుడు ప్రభాస్, నటి కృతి సనన్ లాంచ్ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాముడు, రావణుడి యుద్ధం ఎలా ఉంటుందో తెలియజేసేలా 2వ ట్రైలర్‌ను విడుదల చేసే ఆలోచనలో ఉన్నారట. ఈ సినిమాలో అడ్వాన్స్‌డ్ గ్రాఫిక్స్ టెక్నాలజీని ఉపయోగించారు. ఇక ఈ సినిమా తొలిరోజు బాక్సాఫీస్ వద్ద ఎంత కలెక్ట్ చేస్తుందోనని అందరూ ఉత్కంఠగా చూస్తున్నారు. బాక్సాఫీస్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ చిత్రం మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్లు వసూలు చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కన్నడ, తెలుగు, హిందీ, మలయాళం, తమిళ భాషల్లో దీనిని విడుదల చేయనున్నారు. అన్ని రాష్ట్రాల్లోనూ మంచి ఓపెనింగ్ వస్తుందని అంచనా వేస్తున్నారు. హిందీ ప్రేక్షకుల్లోనూ ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

# చిరంజీవి 'భోళా మానియా' సూపరో సూపర్..!

మెగాస్టార్ చిరంజీవి, మిల్కీ బ్యూటీ తమన్నా జంటగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ 'భోళా శంకర్'. మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. ప్రేక్షకాభిమానులు ఎంతో ఆసక్తిగా, ఆతృతగా ఎదురుచూస్తున్న ఈ చిత్రాన్ని ఆగస్ట్ 11న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సిద్ధంగా ఉన్నారు. ఇక ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్ ప్రేక్షకుల్లో ఫుల్ హైప్ పెంచేసిన సంగతి తెలిసిందే. ఆ హైప్‌ను మరింత పెంచేందుకు మేకర్స్ ఆదివారం నుంచి ప్రమోషన్స్‌ని స్టార్ట్ చేశారు. అందులో భాగంగా ఆదివారం ఈ సినిమా నుంచి తొలి లిరికల్ సాంగ్‌ని రిలీజ్ చేశారు. 'భోళా మానియా..' అంటూ సాగే పాట సూపర్‌గా ఉంది. ఈ సాంగ్ చూస్తుంటే చిరంజీవి ఇంట్రడక్షన్ సాంగ్‌లా అనిపిస్తోంది. మణిశర్మ తనయుడు మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తున్న ఈ పాటను రామ జోగయ్య శాస్త్రి రాశారు. 200 మంది డాన్సర్స్‌తో ఈ పాటను చిత్రీకరించారు. ఇకపోతే చిరంజీవితో మహతి స్వర సాగర్ పని చేస్తున్న తొలి సినిమా ఇది. తమిళ చిత్రం 'వేదాళం'కు రీమేక్‌గా 'భోళా శంకర్' రూపొందుతోంది. సిస్టర్ సెంటిమెంట్ ప్రధానంగా సాగే సినిమాలో చిరంజీవి చెల్లెలు పాత్రలో స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఫైనల్ స్టేజ్‌కు చేరుకుంటోంది.





# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా '777చార్లీ'

యంగ్ నటుడు రక్షిత్ శెట్టి హీరోగా డైరెక్టర్ కిరణ్ రాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన అడ్వెంచర్ కామెడీ డ్రామా చిత్రం '777 చార్లీ'. ఒక చిన్న సినిమాగా రిలీజైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లను కొల్లగొట్టింది. ప్రేక్షకుల నుంచి విశేష స్పందన రాబట్టి ప్రశంసలు అందుకుంది. ఇక స్టూడియోస్ పతాకంపై జి ఎస్ గుప్తా, రక్షిత్ శెట్టిలు నిర్మించిన ఈ చిత్రంలో సంగీత శృంగేరి హీరోయిన్‌గా నటించింది. థియేటర్లలో విడుదల అయ్యి ప్రేక్షకులన, అభిమానులను విశేషంగా ఆకట్టుకున్న ఈ చిత్రం ఇప్పుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించడానికి సిద్ధం అవుతోంది. వచ్చే ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ఈ చిత్రం ప్రసారం కానుంది. నోబిన్ పాల్ సంగీతం అందించిన ఈ చిత్రం బుల్లితెరపై ఎలాంటి రెస్పాన్స్‌ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

# హైదరాబాద్‌లో పవన్ 'OG' షూట్ షురూ..!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉన్నాడు. అందులో యంగ్ డైరెక్టర్ సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఓజీ'చిత్రం ఒకటి. భారీ బజ్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. వీలైనంత త్వరగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇకపోతే దీనికి సంబంధించిన అప్డేట్ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో అదిరే అప్డేట్‌ను మేకర్స్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ మూవీకి సంబంధించి మూడవ షెడ్యూల్ నిన్నటి నుండి హైదరాబాద్‌లో మొదలైనట్లు మేకర్స్ వెల్లడించారు. త్వరలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఈ షెడ్యూల్ షూట్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఇక డివివి దానయ్య ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మ్యూజికల్ సెన్సేషన్ థమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా.. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.




Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.